RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :256 || హైదరాబాద్ || ఆదివారం,నవంబర్ 17, 2024 || VOODAYAM Telugu || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- మహేష్ కుమార్ గౌడ్ ధ్వజం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికే
- బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదు
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం
- కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నాం




హైదరాబాద్

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆపార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధి, తాము ఏడాదిలో చేసిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికేనని విమర్శించారు. బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నామని చెప్పారు. మహిళలకు, అన్నివర్గాల ప్రజలకు ఏం చేశామో వరంగల్ విజయోత్సవ సభలో వెల్లడిస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై




## 40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో

- స్పేస్ఎక్స్ స్టార్‌షిప్‌తో ప్రయాణించే అవకాశం
- సాధ్యం చేసే ప్రయత్నాల్లో మస్క్
- గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..
- ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు

Dail

## ఇదేమన్నా స్కామా?

- నా క్లాస్ లో 99 శాతం మంది ఇండియన్లే
- అమెరికన్ స్టూడెంట్ ప్రశ్న
- ఇంతమంది అమెరికాలో చదివేందుకు ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్న
- ఓ లోకల్ యూనివర్సిటీలో దాదాపుగా విద్యార్థులంతా విదేశీయులేనని వెల్లడి
- సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్‌లో అమెరికన్ల చర్చ



# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..



- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిది
- ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు.
- కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి



## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

- అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట సహా ఏడుగురి మృతి
- ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఘటన
- నిన్న సాయంత్రం ఝూర?ండ్‌లో వివాహం
- అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని వరుడి ఇంటికి వాహనంలో పయనం
- పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వాహనం కనిపించకపోవడమే ప్రమాదానికి కారణం
- సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం



## అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

- సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యం
- అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా
- 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారు
- ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ
- మీ అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు

## అసలు మీ స్టాండ్ ఏంటి?



- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు
- 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు
- పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు
- ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు.
- రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం

వరంగల్

వికారాబాద్ కలెక్టర్ దాడి అంశం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. అధికార కాంగ్రెస్– విపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కలెక్టర్‌పై దాడి, మూసి పునరావాసం అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ తేనె తుట్టేను కదిపినట్టయ్యింది. కేంద్రమంత్రి తీరును రాష్ట్ర మంత్రులు తప్పు పట్టారు. అసలు మీ స్టాండ్ ఏంటి.. కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు. పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు. ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆదేశాలతో కిషన్ రెడ్డి మూసి అంశం గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి మీ నిద్ర వీడండి. మూసీ కాలువ వాసన చూసిన తర్వాత



### లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

వికారాబాద్

లగచర్ల దాడి ఘటనలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరికొందరిని కూడా అరెస్ట్ చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని కొడంగల్ పోలీస్‌స్టేష్ నుంచి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరందరినీ సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసులో మరికొందరి కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్

# రెండోసారి కులగణన?

- అప్పట్లో కోట్లు ఖర్చు పెట్టి నిర్వహణ
- కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు
- తెలంగాణలో రెండుసార్లు కులగనన ఎందుకు చేస్తున్నారు?
- అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది?
- సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు
- పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు.



హైదరాబాద్

తెలంగాణ ఏర్పడ్డాక రెండోసారి కుల గణన చేస్తున్నారు. కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు పడితే, తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు? అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది? అంత హడావుడి చేసి చేపట్టిన ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? 2014 ఆగస్టు 19న తెలంగాణలో ఒక సందడి వాతావరణం ఏర్పడింది. ఆరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు. పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు. ప్రభుత్వ,

# సంపాదకీయం

## తొలితరం దర్శకుడు తపన్ సిన్హా

నవంబర్ 20 నుంచి గోవాలో జరిగే 55వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రత్యేక గౌరవాన్ని పొందనున్నారు దర్శకుడు తపన్ సిన్హా. ఆయనతో పాటు రాజ్ కపూర్, మహమ్మద్ రఫీ, అక్కినేని నాగేశ్వరరావులకు ఈ గౌరవం దక్కనుంది.

ఆ సందర్భంగా తపన్ సిన్హా గురించి నాలుగు మాటలు...బెంగాలీలకు సాహిత్యం పట్ల ఉన్న భక్తి, చలనచిత్రాలు, సంగీతం, రంగస్థలం పట్ల వారికి ఉన్న ప్రేమ బహుశా ప్రపంచంలోనే మరే ఇతర ప్రజలకంటే కూడా అసమానమైనది. బెంగాలీ సినీరంగం అనగానే సత్యజిత్ రే, మృణాల్ సేన్, రిత్విక్ ఘటక్ ఇట్లా పలు పేర్లు మనకు స్పురణలోకి వస్తాయి. అదే స్థాయిలో బెంగాలీ సినిమాకు సేవలందించి ముందు వరసలో నిలబడ్డవాడు తపన్ సిన్హా. ఠాగూర్ అన్నా, ఠాగూర్ రచనలన్నా ముఖ్యంగా కథ లన్నా అమితంగా ఇష్టపడే తపన్ సిన్హా ఠాగూర్ అనేక కథల్ని సినిమాలుగా రూపొందించాడు. కమర్షియల్‌గా కూడా విజయవంతమయిన సినిమా దర్శకుడాయన. కిటికీలన్నీ తెరిచి ఉంచాలి అంటూ..ఎన్నో వైవిధ్యమైన సినిమాలు తీసిన తపన్ సిన్హా ఇట్లా "నన్ను నేను బ్రతికించుకోవడానికి, సినిమా దర్శకుడిగా మెరుగ్గా ఉండటానికి ప్రధాన కారణం నేను నా సృజనను పునరావృతం చేయను. కేవలం ఒకే జానర్‌కి కట్టుబడి ఉండలేను. ఇది నేను విదేశీ చిత్ర దర్శకుల్నించి నేర్చుకున్నాను. వారి కెరీర్‌ను పరిశీలిస్తే, వారు బైబిల్‌పై సినిమా తీసిన తర్వాత ప్రేమ కథపై పని చేయడం చూస్తాం. లేదా ఓ కామెడీని చిత్రీకరించడం చూస్తాం. లేదా వారి తదుపరి వెంచర్ కోసం సంగీతాన్ని రూపొందించడానికీ లేదా చిత్రీకరించడానికీ ప్లాన్ చేయడం లాంటివి చూస్తాం. అంటే అధిక శాతం మంది ఏదో ఒకే ఒక జానర్‌కి పరిమితం కాకుండా వుంటారు. వాళ్లే నాకు ప్రేరణ. ఇంకా చెప్పాలంటే నా ఈ గది నిండా కిటికీలు ఉన్నాయి. ప్రపంచాన్ని బాగా తెలుసుకోవాలంటే వాటన్నింటినీ విశాలంగా తెరిచి ఉంచాలనుకుంటాను. ఒక కిటికీని మాత్రమే తెరిచి ఉంచడం, మిగతావాటిని దృఢంగా మూసి వేయడం వల్ల ప్రయోజనం లేదు. అందుకే నేను నా సబ్జెక్టులనూ, వాటి నేపథ్యాన్ని మారుస్తూ ఉంటాను. ఇది సృజనాత్మక మనస్సును అప్రమత్తంగా ఉంచుతుంది. ఖచ్చితమైన పనిని మంచి స్థితిలో ఉంచుతుంది. నా మనస్సును స్తబ్దత ఆవరించడాన్ని నేను ఎప్పుడూ అనుమతించను." అంటారు. సౌండ్ రికార్డిస్టుగా మొదలై...భారతీయ సినిమా దర్శకుల్లో మొదటి తరానికి చెందిన వాడు తపన్ సిన్హా. ముప్పై ఎనిమిది సినిమాలు తీసాడు. ప్రధానంగా బెంగాలీ సినిమా దర్శకుడిగానే ఉన్నప్పటికీ హిందీలో కూడా పలు సినిమాలు తీశాడు. ఆయన అనేక అవార్డులు అందుకున్న దర్శకుడు. 'తపన్ దా' గా అందరి మన్ననలను అభిమానాన్నీ చూర గొన్న వాడాయన. ఆయన 1924లో జన్మించా డు. ఆయన తన సినీరంగ జీవితాన్ని 1946లో న్యూ థియేటర్స్‌లో సౌండ్ రికార్డిస్ట్‌గా ప్రారంభించాడు. కలకత్తాలో మొదలయిన ఆయన సినీ జీవితం 1950లో లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొనడంతో ఓ మలుపు తిరిగింది. ఆయనకు ఫైన్ ఫుడ్ స్టూడియోలో ఆడియో ఇంజినీర్‌గా ఉద్యోగం రావడంతో అక్కడే ఉ ండిపోయాడు. లండన్లో శిక్షణ పొంది కొంతకాలం వుండి తిరిగి వచ్చిన తర్వాత కలకత్తాలో తన దృష్టి మొత్తం దర్శకత్వం పైనే సారించాడు. 16 జాతీయ ఫిలిం అవార్డుల గ్రహీతఆయన చిత్రావళి 'అంకుష్'తో 1953లో ఆరంభమయింది. ఆయన నిర్మించిన చిత్రాలకు 16 జాతీయ ఫిలిం అవార్డులు అందుకున్నాడు. 'కాబూలీవాలా', 'హతే బాజారే', చిత్రాలకు రాష్ట్రపతి పురస్కారాలు అందుకున్నాడు. ఠాగూర్ కాబూలివాలా కథని మొదట బెంగా లీలో సినిమాగా రూపొందించినవారు తపన్ సిన్హా. ఆ తర్వాత బిమల్ రాయ్ అనేదాన్ని హిందీలో తీశారు. తపన్ సిన్హా పిల్లల కోసం రూపొందించిన 'సఫేద్ హాతి' సినిమాకు ఉత్తమ బాలల చిత్రం అవార్డు కూడా అందుకున్నాడు. ఇక తపన్ దా రూపొందించిన 'ఏక డాక్టర్ కి మౌత్' సినిమాకు గాను 1990లో జాతీయ ఉత్తమ దర్శకుడి అవార్డును అందుకున్నాడు. ఇక 'వీఎల్ చైర్' లాంటి సినిమా అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని విశేష ప్రశంసల్ని అందుకుంది. వాస్తవికతకు ప్రాణం పెట్టి..అంతర్జాతీయ అవార్డుల విషయానికి వస్తే ఆయన అనేక పురస్కారాలు అందుకున్నాడు. కాబూలీవాలా బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్‌లో ఉ త్తమ సంగీత అవార్డు, 'లావూ హాపతే', క్షుదితా పాషన్', 'హాన్సులి బంకర్', 'అతిథి', చిత్రాలకు వెనీస్ ఫిలిం ఫెస్టివల్‌లో, 'హతే బజారు' ఆసియన్ ఫిలిం ఫెస్టివల్‌లో రాయల్ కప్ అవార్డు, 'నగీనా మహార్'కు ఆఫ్రో ఆసియన్ అవార్డు, 'హార్మోనియం'కు ఆసియన్ ఫిలిం ఫెస్టివల్‌లో సంగీతం, అందులో నటిం చిన నటులకు ఉత్తమ నటనకు అవార్డులు అందుకున్నారు. ఇక 1980లో తీసిన 'బందారామేన్ బాగన్'కు జాతీయ అవార్డును అందుకున్నాడు. 1981 తపన్ సిన్హా తీసిన 'అదాలత్ ఓ ఎక్తిమాయి'లో సమాజంలో వేళ్లూనుకుని వున్న అవకాశవాదాన్ని భావస్ఫోరకంగా చిత్రిం చాడు. ఈ చిత్రంలో స్త్రీ పాత్ర ప్రోటాగానిస్ట్, ఆ పాత్రని కేంద్రంగా చేసుకుని సమాజంలో వున్న మనుషుల చిత్ర విచిత్ర ప్రవర్తనలను ముఖ్యంగా పురుషుల దురహంకారాన్ని, అధి కార వర్గాల మోసాల్ని అత్యంత వాస్తవికంగా చిత్రించాడాయన. ఇక తపన్ సినిమాల్లో సంగీ తం ప్రధాన పాత్ర పోషించింది. ఆయన తన చిత్రా ల్లో ఎలాంటి మెలోడ్రామాను అంగీకరించలేదు. అన్నీ వాస్తవిక కోణంలోంచే తీశారు. ఇంకా ఆనాటి దర్శకుల్లో పోటీ కంటే పరస్పర సహకారం అధికంగా ఉండేది. తాను తీస్తున్న ఒక సినిమాలో రవీంద్ర సంగీతను ఉపయోగిం చమని సత్యజిత్ రే సూచించాడని తపన్ సిన్హా ఒక చోట ఆనందంగా చెప్పుకున్నాడు. ఇట్లా అర్ధవంతమైన కవితాత్మకమైన సినిమా లు రూపొందించి ప్రథమ శ్రేణి దర్శకుల్లో నిలబడ్డ తపన్ 2009 జనవరి 15న మరణించాడు.

# ప్రాచీన గ్రంథాలను పరిరక్షించాలి

చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారు మ్రోగుతూనే ఉంటాయి. నేను నా భార్య బిడ్డల కన్నా పుస్తకాలనే ఎక్కువగా ప్రేమిస్తాను. "పుస్తకాలు దీపాల వంటివి. వాటి వెలుతురు మనోమాలిన్యమనే చీకటిని తొలిగిస్తుంది"... భారత రత్న ప్రపంచ మేధావి అంబేద్కర్ మాటలు మనకు నిత్య జ్ఞాపకాలే. పుస్తకం జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. ఆనందాన్నిస్తుంది, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది. అలవాట్లను మారుస్తుంది. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. జీవితానికి మార్గనిర్దేశం చేస్తుంది. తరాల మధ్య వారధిగా, జ్ఞానాన్ని పంచే మాధ్యమంగా పుస్తకం మనిషి జీవితంలో విడదీయరాని భాగం. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా. పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలం లోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి ఆయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉ ంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని ''గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాల లాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప



గ్రంథాలు విదేశీయులను ఆకర్షిం చాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయిం చడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యాన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులై నాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముం దు వేద వ్మాయం శృత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత, భాగవత, రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతక మైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదులు దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతులు ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయాలను అర్థం చేసుకుని, గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# నరకానికి దారులు మన రోడ్డు మార్గాలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

రోడ్డు ప్రయాణాలు ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా మారుతూ మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. బయటకు వెళితే ఇంటికి సురక్షితంగా చేరతామనే గ్యారంటీ ఉండడం లేదు. మనం ఏ తప్పు చేయకపోయినా ఎదుటి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తున్నది. రోడ్డు ప్రమాదాల గూర్చి వార్తల్లో వినని లేదా పత్రికల్లో చదవని రోజు లేదంటే అతిశయోక్తి లేదు. రోడ్డు ప్రయాణాలు నరకానికి నకళ్లుగా మారుతున్నాయి. వాహన/రోడ్డు యూజర్స్ రద్దీ, ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కడం, అతి వేగంగా నడపడం, రోడ్లపై సైన్ బోర్డులు/స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం, ట్రాఫిక్ పోలీసుల కొరత, గుంతలతో కూడిన వంకరటింకర రోడ్లు, వాహన చోదకుల నిర్లక్ష్యపు పోకడలు, వాహనాల అధ్వాన్న దుస్థితులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడడం, శాశ్వతంగా అంగవైకల్యం రావడం అత్యంత బాధాకరం, ఆక్షేపణీయం. రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన: రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థం "రోడ్‌పీస్" అనే స్వచ్ఛంద సంస్థ 1993లో ప్రారంభించిన "ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థ దినం లేదా వరల్డ్ రోడ్ ట్రాఫిక్ విక్టిమ్స్ రిమెంబరెన్స్ డే" వేదికను 2005లో ఐరాస కూడా తీర్మానించడంతో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చర్చించడం, బాధితులు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేయడం, ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులకు నివాళులు అర్పించడం, ప్రభుత్వాలు/స్వచ్ఛంద సంస్థలకు చేయూత/సూచనలు ఇవ్వడం లాంటి కారణాలను చర్చించడానికి, అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2018లో ప్రపంచవ్యాప్తంగా 1.35 మిలియన్ల ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, వీరిలో 5 – 29 ఏండ్ల పిల్లలు/యువత అధికంగా ఉన్నారని తేలింది. పాదచారులు, సైకిల్/బైక్/ఆటోల్లో ప్రయాణించే వారు అధిక శాతం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 వరకు రోడ్డు ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ లక్ష్యాలను నాటికి చేరడంలో విఫలం కావడం శోచనీయం. 2021–30 దశాబ్దాన్ని "గ్లోబల్ ప్లాన్ ఫర్ జి డికేడ్ ఆఫ్ ఆక్షన్ ఫర్ రోడ్ యూజర్స్"గా కూడా ప్రకటించడం గమనార్హం. భారతంలో రోడ్డు ప్రమాదాల దుస్థితి: రోడ్డు ప్రమాదాలు అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 2022లో రోడ్డు ప్రమాదాల్లో 74 వేల మంది స్త్రీలు, 355 వేల మంది పురుషులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మన దేశంలో సగటున రోజుకు 1,264 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో 462 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 19 మరణాలు నమోదు అవుతున్నాయి. ప్రపంచ వాహనాల్లో ఒక శాతం వాహనాలను వినియోగిస్తున్న భారతంలో రోడ్డు ప్రమాదాల్లో మాత్రం 6 శాతం నమోదు అవుతున్నాయి. దాదాపు 70 శాతం రోడ్డు ప్రమాద బాధితులు యువకులే కావడం బాధాకరం. గత దశాబ్దంలో 15.3 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు విడిచారు. 2023లో 1.7 లక్షల మంది చనిపోగా, 4.63 లక్షలు గాయపడ్డారు. ఒక్క ఏపీలోని సగటున నెలకు 1,600 ప్రమాదాలు నమోదు కాగా 680 మంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించే మార్గాలు: ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షితంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవర్లు మద్యానికి/డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, వేగాన్ని అదులో ఉంచడం, ప్రమాదకర మలుపుల వద్ద జాగ్రత్తగా ప్రవర్తించడం, ప్రతికూల వాతావరణంలో నెమ్మదిగా నడపడం, వాహనాలను కండీషన్లో ఉంచడం, మౌళిక వసతులను కల్పించడం, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం, రోడ్డు సెఫ్టీని ప్రచారం చేయడం, నిబంధనలు ఉల్లంఘించిన వారితో కఠినంగా వ్యవహరించడం, రోడ్డు నిబంధనలను తెలుసు కోవడం, ప్రజారవాణాలను బలోపేతం చేయడం, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, సీటు బెల్టులు/హెల్మెట్లు విధిగా వాడడం, రాత్రి డ్రైవింగ్‌ను తగ్గించడం, ప్యాసెంజర్లను పరిమితులకు లోబడి తీసుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం లాంటి చర్యలు రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తాయి. వేగం కన్న ప్రాణం మిన్న, స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్ అనే నినాదాలకు కట్టుబడి సురక్షిత ప్రయాణంతో విలువైన ప్రాణాలను కాపాడుకుందాం. ప్రయాణం ప్రమోదదాయకం కావాలే కాని ప్రాణాంతకం కారాదు. ప్రయాణం గంటలు, నిమిషాలే, కాని జీవితం నిండు నూరేళ్లు. క్షణ కాలపు మన నిర్లక్ష్యం నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుంది. రోడ్డుపై నడిచినా, వాహనం నడిపినా మన జాగ్రత్తల్లో మనం ఉ ంటూ అందరం సురక్షితంగా ఇంటికి చేరుదాం, విలువైన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

# తిరుమల దృశ్య కావ్యం

తూర్పున ఏర్పేడు నుంచి పడమరలో తలకోన వరకు, దక్షిణంలో తిరుపతి నుంచి ఉత్తరంలో కోడూరు దాకా వ్యాపించిన శేషాచలం అడవులను జల్లెడ పట్టాలని నా చిరకాల వాంఛ. ముప్పై ఏళ్ల కింద ఒకసారి, పాతికేళ్ల క్రితం మరోసారి తలకోనలో మునకలేయడంతో అట్టడుగుకు పోయిన కోరిక ఈ మధ్యకాలంలో కావాల్సినంత సమయం దొరకడంతో అంతరాంతరాల్లో దాగిన కోరిక మళ్ళీ ఈ మధ్య నసపెడుతోంది. ఇలాంటి తరుణంలో రాఘవశర్మ గారు రాసిన ' తిరుమల దృశ్య కావ్యం ' పుస్తకం నాకు అందింది. చదవకుండా ఎలా ఉ ండగలను? ఏకబిగిన చదవడం పూర్తి చేశాను. మన దేశంలో భక్తులే ఎక్కువ కాబట్టి తిరుమలకు పలుమార్లు వెళ్లి వెంకన్నను దర్శించుకొని వెనుదిరుగుతారు. ఆ చుట్టుపక్కల ఉన్న అద్భుత ప్రాకృతిక దృశ్యాల వైపు వెళ్లరు. ప్రకృతి ప్రేమికులు మాత్రమే ఆ పని చేయగలరు. కానీ అతి కొద్దిమంది ఆ ఆనందాలను పలువురికి పంచాలనుకుంటారు. అలాంటి వాళ్లలో రాఘవ శర్మ గారిని ప్రధా నంగా చెప్పుకోవాలి. గత కొన్నేళ్లుగా వారు చూసిన తిరుమల కొండల అందాలకు, ఆనందాలకు అక్షర రూపమే ఈ పుస్తకం. ప్రతి వాక్యం రసాత్మక కావ్యమే! "వాక్యం రసాత్మకం కావ్యం" అని విశ్వనాథుడు తన లక్షణ గ్రంథం సాహిత్య దర్పణం లో చెప్పినట్లు ఈ పుస్తకంలోని ప్రతి వాక్యం రసాత్మకమైన కావ్యమే... శేషాచలం కొండకోనల్లో విహరిస్తూ, పవిత్ర తీర్థాలలో జలకాలాడుతూ, వనమూలికా పవనాలను శ్వాసి స్తూ, ప్రాణవాయువును ఊపిరితిత్తుల నిండా నింపుకొని, జల సంగీతాన్ని ఆలకిస్తూ, పాఠ కులు పుస్తకంలో మునిగిపోతారు. శేషాచ లం అడవులు వివిధ జంతువులకు, ఎర్ర చందనం వృక్షాలకే కాకుండా పలురకాల మూలికా వృక్ష సంపదకు కూడా నెలవై ఉ న్నాయి. జీవ వైవిధ్యానికి పేరుగాంచాయి. ఆ మూలికా వృక్ష సంపద విజ్ఞానమంతా ఈ పుస్తక పఠనం వల్ల పాఠకులకు దక్కుతుంది. శేషాచలం అడవుల యాత్రకు ఇది గైడ్! అంతేకాదు, శేషాచలం అడవుల్లోకి వెళ్లాలనుకునే వాళ్ళకు ఈ పుస్తకం ఒక గైడ్ లాగా పనిచేస్తుంది. ఏ దారి ఏ తీర్థానికి వెళు తుందో, ట్రెక్కర్లు ఎక్కడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ట్రెక్కర్ల మధ్య ఉండే పరస్పర సహకారం మొదలైన అంశాలు వివరంగా చెప్పడం వలన కొత్త ట్రెక్కర్లకు కావలసినంత ఉత్సాహం, భరోసా వస్తాయి. ఏ కొండ ఎన్ని కిలోమీటర్ల దూరం ఉంది? అవసరమైతే చతష్పాదాలతో వెళ్ళవలసిన కొండకోనలు ఏవి? దట్టమైన అడవిలో ఒక మోస్తరుగా వెళ్ళే ప్రదేశాలు, ఒక రోజులోనే వెళ్ళ రాగలిగిన ప్రదేశాలు అన్నింటిని చాలా వివరంగా ఇచ్చారు. పుస్తకాన్ని ముందు పట్టుకొని తమ శక్తి సామర్థ్యాలను బట్టి ట్రెక్కర్లు వెళ్లవచ్చు. బ్రహ్మ గుండానికి మహిళా ట్రెక్కర్లుట్రెక్కింగ్ అనేది మగవాళ్ళకే సొంతమా? ఆడవాళ్లు ట్రెక్కింగ్ చేయలేరా? లాంటి ప్రశ్న లకు సమాధానమే 'బ్రహ్మ గుండానికి మహిళా ట్రెక్కర్లు' అనే చాప్టర్. ఈ పుస్తకంలో రచయిత పేర్కొన్న ప్రదేశాలలో ముందుగానే చెప్పినట్లు తలకోన రెండు సార్లు, శిలాతోరణం రెండుసార్లు, చంద్రగిరి దుర్గానికి రెండుసార్లు, అతి పురాతనమైన, చారిత్రాత్మకమైన గుడిమల్లం ఆలయానికి ఒకసారి నేను వెళ్లాను. ఈ పుస్తకంలో శేషాచలం అడవులు, కొండలు, కోనలే కాకుండా చారిత్రాత్మకమైన ప్రదేశాలకు సంబంధించిన.. చంద్రగిరి దుర్గం, సందిగ్ధ సౌందర్యం గుడిమల్లం శివలింగం అనే వ్యాసాలు రెండున్నాయి. వీటికి సంబంధించిన చారిత్రక, పరిశోధనాత్మక వివరాలను సవివరంగా రాశారు. 'డేర్ డెవిల్ ట్రెక్కర్లు' %ుజ% (తిరుమల ట్రెక్కింగ్ క్లబ్) గురించి రాసింది. ప్రకృతి ప్రేమికులైన %ుజ% వాళ్లు కేవలం వాళ్లు మాత్రమే వెళ్లకుండా ఇతరులను కూడా తీసుకువెళ్లడం ప్రశంసనీయం. ఈత రాని వాళ్ళను సైతం ట్యూబుల సహా యంతో పెద్ద పెద్ద నీటి గుండాలను నిర్భయంగా పాటించడం అభినందనీయం. రచయిత వారి కాంటాక్టు నెంబర్ కూడా ఇచ్చి ఉంటే బాగుండేది.

# భగవత్ స్వరూపం... ఉసిరి

హిందూ దేశంలో ఏటా జరుపుకునే పబ్బాలలో, పండగలలో ఒక్కొక్కనాడు ఒక్కో వృక్ష పూజ ఆచరణలో ఉంది. బిల్వపత్రం, శమీ వృక్షం, ఆమ్ర పుష్పం, అలాగే అమలక ఫల వినియోగం చేయడం సాంప్రదాయ సిద్ధంగా వస్తున్నది. కార్తీకం నుండి చైత్రం వరకు ఆరు మాసాలలో అమలకిని పచ్చిదానిని ఏదో విధంగా వాడాలని పెద్దల నిర్దేశం. ఏడాదిలో వచ్చే ఏకాదశులు విష్ణువు చర్యలను బట్టి శయనైకాదశి, పరివర్తనైకాదశి, ప్రబోధిన్యేకాదశి, వ్రత నియమాలను బట్టి నిర్జలైకాదశి, ఫలైకాదశి, వీర పూజనాన్ని బట్టి భీష్మైకాదశి, ఇంద్రికాదశి ఏర్పడగా, ఒక "పండు" (ఉసిరిక)తో సంబంధించి ఏర్పడింది ఒక్క అమలకి ఏకాదశి మాత్రమే. స్మృతి కౌస్తుభం, కృత్యసార సముచ్చయం, తిథితత్వం మున్నగు గ్రంథాలు కార్తీక మాసంలో అమలకి వృక్ష మూలాన ఉసిరిక కాయలతో, ఉసిరిక పత్రితో దైవారాధన చేయాలని, తులసితో పాటు కాయతో ఉసిరిక కొమ్మను పూజించాలని, ఉసిరిక చెట్టు నీడన అన్నం వండాలని, ఉసిరిక పండ్లు కలిపిన నీటితో స్నానం చేయాలని, పూర్ణిమ నాడు ఉసిరిక ఫల దానం చేయాలని, శిరస్సు, ముఖం, హస్తం, దేహమందు ఉసిరిక పండు ధరించాలని వివరిస్తున్నాయి. ఉసిరిక చెట్టు నీడ సోకే కొలనులో స్నానం చేయాలని, ఉసిరిక మాని కింద అరుగు మీద ఆవాసం, పూజ, భోజనం చేయాలని పెద్దల ఉవాచ. అలాగే ఫాల్గుణ మాసంలో మళ్ళీ ఉసిరిక వినియోగం ఉంది. "అమలకే వృక్షే జనార్ధనః అని అమదేర్ జ్యోతిషి మున్నగు గ్రంథాలు పేర్కొంటు న్నాయి. అమలక వృక్షం జనార్ధన స్వరూపమని, దాని కింద ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలని ఫాల్గుణ శుక్ల ద్వాదశి నాడు అమలకీ వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి తెలుపుతున్నది. సంస్కృతంలో అమలకానికి గల పర్యాయ అమలకం గుణమును ధరించునదిబీ పదాలు... రాత్రి దాది వంటిదిబీ వయస్థ – వయస్సున నిలుపునది, ఫలరవ సారవంత మైనది. అమృత అమృతం వంటిది. శీతఫలి– శీతవీర్యము



కలది. ప్రాణమును నిలుపునది కనుక ఉసిరికాయ అను నది సార్థక నామమని కొందరి భావన. ఒక పేద ఇల్లాలు ఉసిరి కాయలు భిక్ష పెట్టగా, ఆది శంకరులు కనకధారా స్తవం చెప్పి బంగారు ఉసిరికాయల వర్షం కురిపించారని చెపుతారు. ఇక వైద్యోపయోగానికి వస్తే..షడ్రసాల్లో ఉప్పు తప్ప మిగతా అన్ని రసాలుదీనిలో ఉన్నాయి. ఇది మహత్తర ఓషధీ గుణం కలది. అమృతా ఫలమనే గ్రంథంలో దాని ఔషధీ గుణాలు, ఫల జాతులు గ్రంథంలో సర్వాంగాల యొక్క వైద్య, పారి శ్రామిక ఉపయోగాలు, వాగ్భ టంలో దీని రసాయనిక, కాయకల్పాది చికిత్స ఉప యోగాలు విపులీ కృతమై ఉన్నాయి. "కరతలామలకము" అనేసామెత తెలియని వారుండరు. అనగా అరచేతిలోని ఉసిరికాయ. ప్రాచీన ఆర్యజ్యోతిర్వి ద్వాంసులు ఉసిరి కాయను భూగోళమునకు ఉపమగ చూపించారు. అంటే అరచేతి అమలకము వలె గోళ సర్వ స్వమును తెలుసుకున్న వారైనట్లు చెప్పారు. విషయ పరిజ్ఞానం సంపూర్ణంగా ఉంటే కరతలామలకమనే సామెతను ఉపయోగిస్తారు. సర్వ ప్రపంచ సదృశమై, భగవత్ స్వరూపమై ఉన్నందనే ఆమలకము దానమునకు ముఖ్యముగా వ్యవహరించ బడుతున్నది.

# ఇంటింటి సర్వే చేస్తూ కాలయాపన చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం

**-బిజెపి కులగనకు వ్యతిరేకం కాదు**
**-6 గ్యారంటీలతో ముందుకు వచ్చారు, కానీ అమలు చేయలేక, కాలయాపన చేస్తా ఉన్నారు.**
**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి.**



వనపర్తి నవంబర్ 16( వుదయం(ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇందులో పొందుపరిచిన 56 అంశాలు ఇది కులగనాన లేదా కుటుంబ సర్వేన అని ప్రశ్నిస్తా ఉన్నాం కులగనునకు కావాల్సింది ఏ సామాజిక వర్గానికి చెందినవారు అయితే సరిపోతుంది ఇంటింటి సర్వే చేస్తూ కాలయాపన చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు చేపట్టకుండా దీనికి కారణాలు చెబుతూ ముందుకు కొనసాగుతుంది, మేము బిజెపి కులగనకు వ్యతిరేకం కాదు, చేయాల్సిన సర్వే కులగననైతే వ్యక్తిగత భూమి ఎంత ఏం చదువుకున్నావ్ మీకు ఏ బ్యాంకులో ఖాతా ఉంది బర్లు ఉన్నాయా కోళ్లు ఉన్నాయా అదేవిధంగా మీరు ఏ రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఉన్నారు గతంలో పూజ చేశారా ఇవన్నీ కులగననకు అవసరమా అని ప్రశ్నిస్తున్నాం,

ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక సమయానికి ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల్లో వీరికి తెలియదా, అభివృద్ధిని మరిచారా, తప్పకుండా కులగనను చేయండి కాదని మేము అంటలేము బీసీ సామాజిక వర్గాలకు ఎంత ఉందని దానిమీద కులగన చేస్తున్నారు, అయితే మీకు కావాల్సిన అంశాలు రెండు మూడు అందుగ్గాను వ్యక్తిగతంగా చేస్తున్నారు ఇది సరైనది పద్ధతి కాదని తెలియజేస్తున్నాం, వెంటనే పునర్ పరిశీలించి కులగణకు కావలసిన అంశాలు తీసుకోవాల్సిందిగా బిజెపి డిమాండ్ చేస్తున్నది ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు ఇంతవరకు ఏకకాలంలో రుణమాఫీ చేయలేదు, రైతు భరోసా అసలుకే ఇవ్వలేదు మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్నారు అదేవిధంగా 6 గ్యారంటీలతో ముందుకు వచ్చారు కానీ అమలు చేయలేక కాలయాపన చేస్తున్నారు కాబట్టి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రజలకు ఏవైతే అవసరమో అవి మాత్రమే అందుబాటులోకి తీసుకురావాలి తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మోసం చేయరాదు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి సంస్థాగత ఎన్నికల్లో పరాభవం తప్పదని అదేవిధంగా ప్రజలు మొత్తం బిజెపి వైపు చూస్తున్నారు నరేంద్ర మోడీ గారి అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల అవసరాలకు అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఉపయోగపడుతున్నాయి తెలంగాణ రాష్ట్రంలో అధికారం అని భీమా వ్యక్తం చేస్తున్నాను-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి. పేర్కొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**
**-సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి.**



కుత్బుల్లాపూర్, నవంబర్ 16,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధిని బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా రూ.60,000/- సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి 125,126,131 డివిజన్లకు చెందిన వాసులు మల రావు, కర్రీ సత్యనారాయణ, వీణ, లక్ష్మమ్మకు రూ 60,000/- ( ఆరవై వేల రూపాయలు )సి ఎం అర్ ఎఫ్-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, బోయిని వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు లాయక్, గణేష్, జీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి వేణు గౌడ్, గఫ్ఫార్, మధుసూదన్ రెడ్డి, అజయ్, అరుణ్, ప్రశాంత్ రెడ్డి, శ్యామల, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టుకు సన్మానం



శంకరపట్నం ,నవంబర్16 (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని తాడికల్ గ్రామానికి చెందిన కొరిమి వెంకటస్వామి సీనియర్ జర్నలిస్టు ను పాత్రికేయ దినోత్సవం సందర్భంగా శనివారం నాడు శాలువాతో సన్మానించిన భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ సుజిత్ రావణ్ బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చపర్తి కుమార్ గడిగే, భీమ్ ఆర్మీ చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్ బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా బీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు సుజిత్ రావణ్ మాట్లాడుతూ జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా వెంకటస్వామిని సన్మానించడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత్రికేయుల కు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అవుతున్నాయని అన్నారు. బీమ్ ఆర్మీ చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటస్వామి పాత్రికేయుడే కాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాడని ఆయన తెలిపారు. ఎంతోమంది పాత్రికేయులు అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.జాతీయ బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత మాట్లాడుతూ గత ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు.ప్రమాద జరిగినప్పుడు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వెంకటస్వామి ఆరోగ్య పరిస్థితి యోగక్షేమాలు అడిగి మనోధైర్యాన్ని చెప్పి ఓదార్చారు.

# గ్రూప్ -3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



కోదాడ,నవంబర్ 16(వుదయం ) టీజీ పి ఎస్సి గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధికారులకు సూచించారు.శనివారం కోదాడ పట్టణంలోని కె ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో పరీక్ష ఇన్విజిలేటర్లకు పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు.అనంతరం ఆర్ డి ఓ కార్యాలయం లో ప్రశ్న పత్రాల స్ట్రాంగ్ రూం ను పరిశీలించి, అధికారుల సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల 17,18 వ తేదీలలో గ్రూప్ - 3 పరీక్ష నిర్వహించే కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు విజిట్ చేసి పరీక్ష సెంటర్ లలో సీసీ కెమెరాలు,అవసరమైన పర్నిచర్, లైట్స్, టాయిలెట్లు , త్రాగు నీటితో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. ప్రశ్న పత్రాలు, ఇతర పరీక్షా సామాగ్రిని పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ నుంచి ఎగ్జామినేషన్ సెంటర్స్ కు తరలించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశం లో అధికారులు ఆర్ డి ఓ సూర్యనారాయణ,ఎం ఆర్ ఓ వాజిద్ అలీ,ఎంపీడీఓ రామచందర్ రావు,ఎం పి ఓ పాండు రంగన్న,మున్సిపాలిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా దేవుని రవి



మెదక్, ( 2024 నవంబర్ 16 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ముదిరాజ్ సంఘం ఒకటో నంబర్ బేడ నూతన అధ్యక్షునిగా దేవుని రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామయంపేట పట్టణంలోని దుర్గమ్మ గుడి వద్ద కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. కోశాధికారిగా చల్మెడ శ్రీనివాస్, రైటర్లుగా పెంట మీది శ్రీనివాస్, దేవుని పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దాకి శ్రీనివాస్, గంగేరి పోచయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవుని రవి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. సభ్యులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# ప్లాస్టిక్ రహిత క్యారీ బ్యాగులు తయారీ కంపెనీ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల



చిట్యాల నవంబర్ 16(వుదయం ప్రతినిధి) నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో ఆర్ కె ఎంటర్ ప్రైసెస్ పర్యావరణానికి హానికాకుండా ప్రకృతిలో కలిసే బ్యాగులను తయారు చేసే కంపెనీని శుక్రవారం నాడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత కంపెనీ ఏర్పాటు చేసిన గండూరి శిరీష రామకృష్ణను అభినందించారు. రోజురోజుకు పర్యావరణం ప్లాస్టిక్ తో కలుషితం ఆవ్వడం జరుగుతుంది. పర్యావరణాన్ని కాపాడాలని మంచి ఉద్దేశంతో ప్లాస్టిక్ రహిత బ్యాగులు పర్యావరణానికి హానికాకుండా త్వరితగతిన ప్రకృతిలో కలిసే విధంగా బ్యాగులు తయారు చేయడం ఎలాంటి విష పదార్థాలు ఉండకుండా పర్యావరణానికి తోడ్పడే ఈ కంపెనీ ఏర్పాటు చేయడం మంచి సదుద్దేశమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,మాజీ ఎంసీ చైర్మన్ కాటం వెంకన్న,నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,రెమిడాల లింగస్వామి, జడల చిన్న మల్లయ్య,ఏర్పుల పరమేష్, ఎద్దులపురి కృష్ణ,బోడ స్వామి,ఎడ్ల మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు పత్రికలు.!

**- జర్నలిజం విభాగాధిపతి డా. సంగని మల్లేశ్వర్**



హనుమకొండ, నవంబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల పక్షాన నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ చెప్పారు.కాకతీయ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిజం విభాగం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ఎప్పుడు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై దృష్టి పెడతాడన్నారు.ఇది ఒక విలేకరిగా వారి బాధ్యత అని,సమాజంలో జరిగే అవినీతి,అక్రమాలపై రాస్తున్న కథనాలు జీర్ణించుకోలేని పాలకులు భౌతిక దాడికి దిగడం ముమ్మాటికి అది సమాజం పై దాడే అన్నారు .1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సు మేరకు 1966 నవంబర్ 16వ తేదీన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అప్పటినుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదీన జాతీయ పత్రిక దినోత్సవం నిర్వహించు కుంటున్నామన్నారు.పత్రికలు నిజాన్ని నిర్భయంగా,స్వేచ్ఛగా, రాజకీయాలకు అతీతంగా రాయాలని అన్నారు.ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్ట్లపై దాడులు,భద్రత వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నాయన్నారు.ఇలా అనేకమంది జర్నలిస్టులపై రోజు రోజుకు ఏదో ఒక చోట దాడులు జరుగుతూనే వున్నాయన్నారు.దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని జర్నలిస్ట సంఘాల నాయకులు,ప్రజలు కోరుకుంటున్నారని,ఎన్నో కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందన్నారు. కానీ అదేస్థాయిలో వారు విధి నిర్వహణలో

భాగంగా ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి ఉంటుంది.తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిజ నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ముందుంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు డా. శ్రీకాంత్ యాదవ్, కంజర్ల నర్సింహా రాములు, డా. వంగాల సుధాకర్,

డా. మోటె చిరంజీవి,ఈర్ల సురేందర్,జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

# 19 న బీసీ కుల గణన చైతన్య సదస్సును విజయవంతం చేయండి



మెదక్, ( 2024 నవంబర్ 16 వుదయం ప్రతినిధి : బీసీ కులగనన చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ పిలుపునిచ్చారు. నవంబర్ 19 వ తేదీ మంగళవారం రోజున మెదక్ లోని టి ఎన్ జి ఓ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు బీసీ కులగణన చైతన్య సదస్సు నిర్వహిస్తామని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొంటారని తెలిపారు. బీసీ సమగ్ర సర్వే ప్రకారం మనకు వచ్చే మన వాటాను మనం సాధించుకోవాలని ఇంకా బీసీ పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని ఆశా భావం వ్యక్తం చేశారు. కాబట్టి ఇట్టి కార్యక్రమానికి జిల్లాలోని అన్ని బీసీ కుల సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు, బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సలహాలు సూచనలు తెలిపి ఈ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జైశ్రీరామ్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం



యాదాద్రి భువనగిరి/రాజాపేట . నవంబర్ 16 వుదయం ప్రతినిధి: ఇటీవల మృతి చెందిన ఎండి జానీ. కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు రూపాయలు 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊట్కూరు అశోక్ గౌడ్, గాండ్ల నర్సింగరావు, కోయ మధు, పిషిక వెంకటేష్, సంగం వేణు, చింతం వేణు, సాధనబోయిన శంకర్, వనం ఆనంద్, ఎండి అహ్మద్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్- 3 రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు.జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట నవంబర్ 16 (వుదయం) ఆదివారం, సోమవారం రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-%×××% రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయుడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయనీ, ఈ కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చెరవద్దు అని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదు అన్నారు. కాళ్లకు షూ వేసుకోవద్దు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, వాహనాలు వేగంగా నడపవద్దు అన్నారు. ముందుగా బయలుదేరి ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్షా వ్రాయాలని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐటీయూసీ మహాసభలో పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి నవంబర్ 16( వుదయం ప్రతినిధి ):మండలంశివరామాపురం గ్రామంలో మండల తాపీ మేస్త్రి సంఘము, భావన నిర్మాణా కార్మిక సంఘము ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు పనస ప్రసాద్, జిల్లా సభ్యులు బొట్ల శ్రీను ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్న సభకు ముఖ్య అతిథులుగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి భవన కార్మిక మేస్త్రి సంఘం జెండా ఆవిష్కరణలో పాల్గొని తదనంతరం మాట్లాడుతూ భారత దేశంలో భవన కార్మిక సంఘం మేస్త్రి సంఘం చాలా క్రియాశీలకంగా పాత్రలో ఉందని వారికి ప్రతి కార్మికునికి లేబర్ ఇన్సూరెన్స్ ఉన్నట్లయితే సాధారణ మరణానికి లక్ష ముప్పై వేల , ఇద్దరు అమ్మాయిలు ఒక్కొక్కరికి 30000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, చెడుపాక కుమార్, లేతకుల మహేందర్ రెడ్డి, జాజు నాయక్, బద్దం వేణుగోపాల్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, భావన నిర్మాణా కార్మిక సంఘము జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు గబ్బేట కొమురయ్య, ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకయ్య, ఉపాధ్యక్షుడు భూముల అంజయ్య, స్థానిక సంఘము అధ్యక్షులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో అనే ముఖ్య ఉద్దేశంతో ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటు

-రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు





నల్లగొండ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో అనే ముఖ్య ఉద్దేశంతో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటైనట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలకు సంబంధించి బిసి కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై ఆర్జీలను, విజ్ఞాపన పత్రాలు స్వీకరించి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రెండు వారాల క్రితమే రాష్ట్ర డెడికేషన్ కమిషన్ ఏర్పాటు అయ్యిందని, స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు ఎంత ఉండాలో పేర్కొనే విషయమై ఈ కమిషన్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం అని ,ప్రత్యేకించి ఏ గ్రామపంచాయతీలో,వార్డులో, జిల్లా, మండల పరిషత్ లలో ఎంత శాతం రిజర్వేషన్ ఉండాలో పేర్కొనే విషయమై కమిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాలలో కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయడం జరిగిందని ,శనివారం నల్గొండ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, వ్యక్తులు వచ్చి వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా విజ్ఞాపనలు, అభ్యర్థనల రూపంలో అందజేశారని తెలిపారు. త్వరలోనే ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలలో సైతం ఈ అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో జనాభాలో బీసీల శాతం ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువ మంది వారి విజ్ఞాపనలు అందించారని ,అదేవిధంగా పని కులాలను ఏ బి సి డి విభజిస్తే బాగుంటుందని సూచించారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశాలు కల్పించాలని, సమగ్ర సర్వే తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు సమర్పించినట్లు ఆయన చెప్పారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ తదితరులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో డెడికేషన్ కమిషన్ స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై ఆర్జీలను, విజ్ఞాపన పత్రాలను, దరఖాస్తులను స్వీకరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ ,సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చైర్మన్ కేశవులు, నాయి బ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం నల్గొండ, ముదిరాజ్ సంఘం ,పూసల సంఘం, వడ్డెర సంఘం ,చేతివృత్తుల, కుల సంఘాలు, కుమ్మరి, యాదవ, ముదిరాజ్ రజక సంఘాలు, విశ్వబ్రాహ్మణ సంఘం వారి విజ్ఞాపనలను సమర్పించారు. ఈ విజ్ఞాపనలలో బీసీ కార్పొరేషన్, బీసీ సంక్షేమ శాఖలను బలోపేతం చేయాలని, వృత్తులు చేసుకునే వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని విశ్వబ్రాహ్మణ సంఘం కోరగా, బీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, ఇప్పటివరకు స్థానిక సంస్థలలో స్థానం లేని కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించే విషయం ఆలోచించాలని, ప్రత్యేకించి నాయి బ్రాహ్మణవృత్తికి పేటెంట్ హక్కులు కల్పించాలని, 42 శాతం ఉన్న ముదిరాజులకు దామాషాపరంగా రిజర్వేషన్ ఇవ్వాలని ,పూసల జాతిని రాష్ట్రప్రభుత్వం ఎంబీసీ జాబితాలో చేర్చి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని, చేతివృత్తుల కుల సంఘాలను ఏ బి సి డి వర్గీకరణ చేస్తే మేలు జరుగుతుందని, బీసీలకు ఇచ్చిన 27% రిజర్వేషన్ సైతం పూర్తిగా అమలు కావటం లేదని ,అందువల్ల రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని, ఈ బి సి 10% పై వచ్చిన 108 సవరణను రద్దు చేయాలని, మహిళల్లో అత్యంత పేదవారికి మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని, మేదర కులస్తులను ఎస్టీలలో చేర్చాలని, సంచారజాతుల పేరున బీసీఏ లో ఉన్న అర్హత లేని కులాలను తొలగించాలని ,ఎంబిసి కార్పొరేషన్ పేరును మార్చి తెలంగాణ సంచార జాతుల కార్పొరేషన్ గా పెట్టాలని ఆయా సంఘాల ప్రతినిధులు కమిషన్ కు విజ్ఞాపనలు అందజేశారు. డేడికేషన్ కమిషన్ కార్యదర్శి బి. సైదులు ఐ ఎఫ్ ఎస్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,అదనపు ఎస్పి రాములు నాయక్, డిఆర్ఓ అమరేందర్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నజీమ్ అలీ,యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, సూర్యాపేట బీసీ సంక్షేమ అధికారి అనసూయ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.

# లింకు రోడ్లతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చు...

## : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 16,(వుదయం ప్రతినిధి ),హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్డిసిఎల్) లింక్ రోడ్ల నిర్మాణంలో భాగంగా 29 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఫాక్స్ సాగర్ - రాంరెడ్డి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా లింక్ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు సమీప ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని లింకు రోడ్ల పనులలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు ఇస్మాయిల్, హెచ్ఆర్డిసిఎల్ సీఈ శ్రీనివాస్, ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి, న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్, విట్టలయ్య, హెచ్ఆర్డిసిఎల్ అధికారులు జెరేమయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి



కాసిపేట నవంబర్ 16 (వుదయం విలేకరి) గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముత్యం పల్లి బ్రాంచ్ మేనేజర్ కాసిరాజ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కౌన్సిలర్ లు సోదరి రాహుల్ పొలవేని రాజ్ కుమార్ లు అన్నారు. శనివారం మండలంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముఖ్యంపల్లి బ్రాంచ్ మేనేజర్ కాసిరాజ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పొదుపు, ప్రధానమంత్రి బీమా, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలన్నీ బ్యాంకుల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించి,వంద శాతం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని కోరారు. నగదు రహిత లావాదేవీలపై రైతులు తమ ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరపాలన్నారు.పంట పెట్టుబడుల నిమిత్తం బ్యాంకు రైతులకు రుణాలిస్తుందని, పంట విక్రయించిన అనంతరం వచ్చిన డబ్బులు బ్యాంకుల్లో భద్రపర్చుకోవచ్చని తెలిపారు. సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ, ప్రధానమంత్రి సురక్షా భీమ యోజన, ఎస్బిఐ జనరల్ బీమా ఏడాదికి వెయ్యి, ఆటల్ పెన్షన్ యోజనలో 16 ఏండ్ల నుంచి 40 ఏండ్లలోపు యువకులు, రైతులు బీమా చేసుకోవాలన్నారు. డిజిటల్ లావాదేవీల పద్ధతులతో పాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యత పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాయి కృష్ణ ఏపిఎం వెంకటేశ్వర్లు వివో ఏ లు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు తాడికల్ పాఠశాల విద్యార్థులు ఎంపిక.



శంకరపట్నం ,నవంబర్16(వుదయం ప్రతినిధి): , శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రిషిత, రామ్ చరణ్, అర్చన, రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సెలక్షన్లలో ఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

ముగ్గురిలో అర్చన 9 తరగతి, రిషిత తొమ్మిదవ తరగతి, రామ్ చరణ్ ఎనిమిదవ తరగతి, విద్యార్థులుగా ఉండి, బేస్ బాల్ ఆటలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈనెల 16-18న రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి, అందులో పాల్గొనడం కోసం ఈ విద్యార్థులు సిద్ధమవుతున్నారు. విద్యార్థుల ఎంపికపై మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆడెపు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మా దేవి గ్రామ పెద్దలు వారికి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల పేరు ప్రతిష్ట పెంచిన ఈ విద్యార్థులను వారి సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# క్షేత్ర పర్యటన ద్వారా విజ్ఞానం పొందుతున్న శిశు మందిర్ విద్యార్థులు



ముధోల్, నవంబర్16 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తతరగతి విద్యార్థులు వ్యవసాయం నూతన పద్ధతులు, సాంకేతికత దాని వినియోగం, రబీ కాలపు పంటలు మొదలగు విషయాలను తెలుసుకునుటకు క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయదారుడు ఆయిటి యోగేష్, జంగిలి పోతన్న విషయాలను కులంకుషంగా వివరించారు. విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థుల వెంట విషయ ఆచార్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా రండి

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాళేశ్వరపు నర్సయ్య



శాయంపేట, 16 (వుదయం ప్రతినిధి) శాయంపేట ప్రెస్ క్లబ్ లో అక్రమాలు జరిగాయని, భూ సమస్యలు పరిష్కరిస్తానని, దసరా పండుగ సందర్భంగా అధికారులను ఒత్తిడి చేసినట్లుగా వచ్చిన ఆరోపణలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ (ఆంధ్రప్రభ) చేసిన ఆరోపణలను నిరూపించాలని అన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని 22 మంది సభ్యుల అభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. తదనంతరం ఓ విలేఖరి ప్రెస్ క్లబ్ కుర్చీలను తీసుకెళ్లడం, మరొక విలేఖరి ప్రెస్ క్లబ్ పేరుతో డబ్బులను వసూలు చేయడం ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చిన ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయాల మీద ప్రశ్నిస్తే కొంతమంది విలేకరులు నాపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నా యొక్క ఎదుగుదలను ఓర్వలేక కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను జిల్లా స్థాయి నాయకులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా కొంతమంది విలేకరి మిత్రులు జర్నలిజాన్ని అబాసు పాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అధ్యక్షుడి హోదాలో ఉన్న నేను ఏమైనా తప్పులు చేస్తే 22 మంది సభ్యులను సమావేశ పరిచి తప్పులను నిరూపణ చేసి వాటి ఆధారంగా అధ్యక్షున్ని తొలగించాలే తప్ప ఏక వాక్య తీర్మానంతో కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సబబు కాదని అన్నారు. మండల ప్రజలు, అధికారులు గమనిస్తున్నారని అన్నారు. వారు చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనియెడల బహిరంగ క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. లేదంటే వారి పైన పరువు నష్టం దావా వేయడం జరుగుతుందని తెలిపారు. చిల్లర మాటలు మానుకోవాలని జర్నలిజం వృత్తిని అగౌరవపరచడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను చర్చించడానికి జిల్లాస్థాయి నాయకులు త్వరలో రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమక్షంలోనే ఎవరు తప్పు చేశారనేది తేలిపోతుందని అన్నారు. ఈ సమావేశంలో గన్ను సంతోష్ కుమార్, చల్ల రాజిరెడ్డి, నాగభూషణం, గిరాబోయిన రాజు, కోడిమాల రాజేందర్, బంక ప్రవీణ్, బుచ్చిబాబు, జక్కుల కృష్ణ, మల్లికార్జున్, ఉప్పు నర్సయ్య, బలిజే వేణు, తుడుం రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి వనభోజనాలకు మేయర్ కు ఆహ్వానం...



కుత్బుల్లాపూర్, నవంబర్ 16,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎన్ఎంసి ఆర్గనైజషన్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, ప్రగతినగర్ రెడ్డి వన బోజన కమిటీ సభ్యులు వారి ఆద్వర్యంలో నిర్వహించే రెడ్డి కులదైవం కుంటి మల్లారెడ్డి కార్తీక మాస రెడ్డి వన బోజన వేడుకకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.

# నవంబర్ 23న సర్దార్ పటేల్ స్టేడియం నందు దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహణ

జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి

ఖమ్మం,నవంబర్ 16 (వుదయం ప్రతినిధి):ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నవంబర్ 23న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పాల్గొనాలని జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధులకు పరుగు పందెం, షాట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బధిరులకు పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 10 నుంచి 17 సంవత్సరాలలోపు వయస్సు గల వారికి జూనియర్ కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాల వయస్సు గల వారికి సీనియర్ క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు నవంబర్ 23న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంకు సదరం సర్టిఫికేట్ తో సహా చేరుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

పీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య



సాగర్ నియోజకవర్గం నవంబర్ 16 (వుదయం ప్రతినిధి ) హాలియాలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నకిరేకంటి సైదులు మాదిగ సమన్వయకర్తగా నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల మాదిగల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య హాజరై ఆయన మాట్లాడుతూ నవంబర్ 23న నల్గొండలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు, మేధావులు, మహిళలు,యువకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారుఈ సమావేశము లో లాయర్ నాగారం అంజయ్య, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు చిన్న శ్రీరాములు,

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల సైదులు, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, మాజీ ఎంపీపీ వెంకన్న, నియోజకవర్గంలోని మాదిగ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు హాజరయ్యారు

# సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుంది

– జిల్లా కలెక్టర్ బాదావత్

**రైతుల అధైర్య పడాల్సిన అవసరం లేదు, రైతుల ఖాతాల్లోనే నేరుగా 48 గంటల్లో డబ్బులు జమ.**

**మంగనూరు, లట్టుపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ .**



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరుగుతుందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుందని, రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు జరిపిన 48 గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు స్పష్టం చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు లట్టుపల్లి గ్రామాల్లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి తేమశాతం వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులకు ఏమన్నా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని, వెంటనే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని, ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాతావరణం లో మార్పులు సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు వాళ్ళు సూచనలు సలహాలు అందిస్తామని, అందుకు అనుగుణంగా రైతులు జాగ్రత్తగా తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు రైతులకు వివరించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఐకెపి ఏపీఎం రజిత, సిసి కళావతి, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# గుమ్మడి మహేష్ ను కిరాతకంగా చంపిన అసలైన దోషులను వెంటనే అరెస్టు చేయాలని అదేశించిన

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ .



మహబూబాబాద్ జిల్లా,నవంబర్ 16(వుదయం ప్రతినిధి ):మహబుబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఆదివాసి యువకుడి గుమ్మడి మహేష్ ని గత నెల అక్టోబర్ 20న గుమ్మడి మహేష్ తన సోంత ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో గంధసిరి మంజుల, గంధసిరి కృష్ణ , మరియు కోమ్మురాజుల వీరభద్రం,గంధసిరి మంజుల తమ్ముడు బొబ్బెర హరిష్, మరియు కోమ్మురాజుల వీరభద్రం భావమర్ధి మరియు మరి కోందరు వ్యక్తులు కలిసి అతి కిరాతకంగా నోట్లో గుడ్డలు పెట్టి చంపి, మృతుడు గుమ్మడి మహేష్ మంజులను అత్యాచారం చేయబోతే చంపాము అని గంధసిరి మంజుల మరియు దోషులు చిత్రికరించటం జరిగింది. ఇట్టి విషయంపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం గుమ్మడి మహేష్ కుటుంబాన్ని సందర్శించి గుమ్మడి మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదే విధంగా గుమ్మడి మహేష్ మృతికి గల అసలు కారణాలు గ్రామ ప్రజలు , కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు.

గుమ్మడి మహేష్ మృతికి అసలు కారణం గుమ్మడి మహేష్ నుండి గంధసిరి మంజుల పెద్ద మొత్తంలో డబ్బులు అప్పుగా తీసుకోని ఇవ్వకుండా ఎగ్గోటలనే ఉద్దేశ్యంతో మంజుల ప్రియుడు కోమ్మురాజుల వీరభద్రం మరియు ఆమే తమ్ముడు బొబ్బెర హరిష్ మరియు మరి కోందరితో కలిసి పథకం ప్రకారం చంపి ,...తనను అత్యాచారం చేయబోతే చంపాను అని నమ్మించే ప్రయత్నం చేసారు అని చెప్పడం జరిగింది. గుమ్మడి మహేష్ మృతికి అసలు దోషులు అయిన కోమ్మురాజుల వీరభద్రం మరియు మంజుల తమ్ముడు బొబ్బెర హరిష్ ను మరియు వారికి సహాకారించిన వ్యక్తులను అరెస్టు చేయకుండా ఇన్ని రోజులు నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపైన ఆగ్రహం వ్యక్తం చేస్తు...వెంటనే మిగతా దోషులను అరెస్టు చేయాలని మహబూబాబాద్ డీఎస్పీ ని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఒక ఆదివాసి యువకుడు ఎస్సి ,ఎస్టీ అట్రకేసు కింద చంపబడితే .. బాధిత కుటుంబనికి ప్రభుత్వం అందించే సహాయంలో 25% 24 గంటల్లో ఎందుకు ఇవ్వలేదు అని జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా మందలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మహబూబాబాద్ డీఏ స్పీ తిరుపతి రావు ,గార్ల బయ్యారం సి .ఐ రవికుమార్,బయ్యారం ఎస్. ఐ , మరియు గార్ల ఎస్.ఐ జినత్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మెహన్ రెడ్డి, సీతంపేట మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి,కోనకంచి రామకృష్ణ రావు ,గుగులోత్ విర్యా,ఈసం వెంకన్న ,పెనక దుర్గరావు,విమల్ కుమార్ జైన్,గుగులోత్ దేవా ,వీర్యా , మహిళలు ,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మాజీ సీఎం కెసిఆర్ చెప్పుల్లోనే సిఎం రేవంత్ రెడ్డి అడుగులు

- జిల్లాలో పార్టీ పూర్వ వైభవానికి కృషి
- పాలకుల విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు
- మతాల పేరుతో పబ్బం గడుపుకుంటే కుదరదు
- సిపిఎం కేంద్ర,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.నాగయ్య,ఎస్.వీరయ్య





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/(వుదయం ప్రతినిధి) గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగి వేసారిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే పది నెలల్లో ప్రజల నుచి వ్యతిరేకత మూట కట్టుకుందని సిపిఎం కేంద్ర,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. నాగయ్య,ఎస్.వీరయ్య ఆరోపించారు. సభాధ్యక్షులు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డోర్నకల్ పట్టణంలో బిషప్ హాజరయ్య ఫంక్షన్ హాల్ లో సిపిఎం మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. సిపిఎం కేంద్ర,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. నాగయ్య,ఎస్.వీరయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడారు. మహబూబాబాద్ కలెక్టర్ ఆఫీస్ మహాసభలో ఎన్నిసార్లు గుడిసెలు పూల్చిన మరల కట్టుకుందాం. పేదలను చేల్లో పెట్టారు భయపడేది లేదు. హైదరాబాదు మహానగరంలో ధర్నాలు,ప్రదర్శనలు చేయకుండా నిషేధం విధించారు. ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంది. హక్కులను గౌరవించాలి. పోలీసులకు సర్వ అధికారాలు ఇస్తే పేద పరిస్థితి ఏమిటి? ఇదే ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటారా? తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీల పాలన గురించి రాష్ట్ర ప్రజలకు తెలుసు.. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కొంత మార్పులు జరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. పరిశ్రమలకు భూములు ఇచ్చేయలేదని బాధితులు తిరగబడుతుంటే వాళ్ళు రైతులే కాదని పాలకుల అనటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఓడిపోయిన బిఆర్ఎస్ పార్టీ అగ్రహారంతో రోడ్డు మీదకు వచ్చిన ప్రజలకు ఎర్రజెండా ఇస్తామన్నారు. ఆరు గ్యారెంటీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చే ఏడాదైన ఆరోగ్యారెంటీలో పూర్తి చేయలేదన్నారు. ఆగస్టు 31 వరకు రైతులకు రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ మీద ఒట్టేసి చెప్పి మాట మార్చారన్నారు. రైతు భరోసా ఇస్తానని ఇవ్వలేదన్నారు. విద్యార్థులు గ్రూప్ వన్ పరీక్షలకు సిద్ధపడితే మీరు విడుదల చేసిన జీవో గందరగోళం సృష్టించింది అన్నారు. రాష్ట్రంలో కోటి మంది కార్మికులకు కనీస వేతనాలు కూడా పెంచలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటలన్నీ నీటి మీద రాతలే అన్నారు. గత ప్రభుత్వంలో ఆటో వాళ్ళు అంగన్వాడి టీచర్లు ఉద్యమాలు చేస్తే కెసిఆర్ కేటీఆర్ ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ ఒకళ్ళి ఒకరు రక్షించుకోవడం కోసం బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిజెపి నాయకులు మెదక్ జిల్లాలో బక్రీద్ పండుగ రోజు ఇళ్లల్లోకి చొరబడి తనిఖీలు చేయడం ఎంత అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులకు ఇదినా సంస్కారామ? మత సిచ్చు పెట్టడానికి కుట్రలు పన్నుతున్నారు. సిపిఎం అండతో ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. తొలుత ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పురవీధుల్లో మహిళలు కోలాటాలతో నాయకులకు ఘనస్వాగతం పలికారు. వేలాది మందితో సభా ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహించారు.

డోర్నకల్ పట్టణం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు భాస్కర్,శెట్టి వెంకన్న,గుణగంటి రాజన్న,సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు,అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్,బి.ఆర్ వీరస్వామి,బొమ్మన అశోక్ కుమార్,ఉప్పనపల్లి శ్రీనివాస్,నవాబు, పుట్టా శ్రీనివాస్,జేవిఆర్,దాసరి మల్లేశం,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయమంతా దీపాలతో వెలిగించి ప్రత్యేక పూజలు





: యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 16 వుదయం ప్రతినిధి : మహిళా భక్తులు ఆలయంలో సకల దేవతామూర్తుల ముందు, పరిసర ప్రాంతాలలో దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. వివిధ దేవత మూర్తుల ఆకృతులతో దీపాలను వెలిగించి పూలతో అలంకరించి భక్తి పాటలు పాడారు. రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రాత్రి సామూహికంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చక స్వాములకు అందజేసి ఆశీర్వచనం పొందారు. దేవతామూర్తుల అలంకరణలు జరిగాయి. వచ్చిన ప్రతి ఒక్క భక్తుడు, భక్తురాలు దీపాన్ని వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం, కార్తీక పున్నమి విశిష్టతను అర్చక స్వామి వివరించారు. ఆలయంలోని ఉసిరి, తులసి, బిల్వ పత్ర వృక్షాలకు పూజలు చేసి దీపారాధన చేశారు. మహిళలు ఉసిరి, పిండి దీపాలను వెలిగించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో కార్తీకదీపాలను వెలిగించి మంగళ హారతులతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలు శిక్షణను వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబరు16 (వుదయం ప్రతినిధి) మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలో జిల్లా వయోజన విద్య శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి స్త్రీ శక్తి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ, అక్షరాభ్యాస కేంద్రాలను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, ఓరియంట్ సిమెంట్ కంపెనీ జి.ఎం. కులకర్ణిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యత–కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు తాము కుట్టు శిక్షణలో తర్ఫీదు పొందుతూ నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. కుట్టు శిక్షణ నైపుణ్యం పొందిన మహిళలకు స్వయం ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అక్షరాభ్యాస కేంద్రాల ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో రాష్ట్రంలోనే కాసిపేట మండలం ముందుంజలో ఉండడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. శిక్షణ పొందుతూ వయోజనులకు చదువు నేర్పించే మహిళలకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 100 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న వారికి ధృవపత్రాలు అందజేశారు. కళ్యాణలక్ష్మి / షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కొంత మంది వయోజనులతో అక్షరాలు దిద్దించారు. అంతకు ముందు కుట్టుశిక్షణ కేంద్రంలో మహిళలకు తర్ఫీదునిచ్చే కుట్టు మిషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల తహశిల్దార్ భోజన్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 50 శాతం ఇంటింటి సర్వే పూర్తి.

## రైతులకు ధాన్యం బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపు

## జడ్పీ సీఈఓ శోభారాణి



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 16 వుదయం ప్రతినిధి : జిల్లాలో ఇంటింటి సర్వే 50% పూర్తయిందని ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి అయ్యే అవకాశం ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకు వెంటనే బిల్లులు చెల్లింపు జరుగుతుందని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. శనివారం రాజాపేట మండలం నమిల గ్రామంలో ఇంటింటి కులగనన సర్వే, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ ను సర్వే చేస్తున్న విధానంను అడిగి తెలుసుకుని అభినందించారు. ధాన్యం కొనుగోలు వివరాలను పిఏసిఎస్ సీఈవో సిల్వేరు శేఖర్ గౌడ్ ను అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. జెడ్పి సీఈవో వెంట ఎంపీడీవో నాగవేణి తదితరులు ఉన్నారు.


# మండల అభివృద్ధికి మంత్రి పొన్నం కు విన్నపం...

## టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్...



శంకరపట్నం ,నవంబర్16(వుదయం ప్రతినిధి): శంకరపట్నం మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ నిధులు కేటాయించాలని టిపిసిసి సభ్యులు శంకరపట్నం మండలం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వం కలిసి విన్నవించినట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం ధర పేద బడుగు బలహీన వర్గాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరు అందిస్తుందని, తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శంకరపట్నం మండల అభివృద్ధి కోసం విన్నవించినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, భూమ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్



## దిద్దుబాటు దిశగా మార్కెట్లు

**ఆల్‌టైమ్ హై నుంచి 10 శాతానికిపైగా క్షీణించిన దేశీయ ఈక్విటీలు**

**న్యూఢిల్లీ, నవంబర్ : ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నో కొత్త రికార్డులను నెలకొల్పాయి.**

అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) రెండూ ఆల్‌టైమ్ హైలతో అదరగొట్టాయి. అయితే ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. గతకొద్ది రోజులుగా నూచీలు వరుస నష్టాలకే పరిమితమవుతున్నాయి మరి. ఈ క్రమంలోనే సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిల నుంచి గమనిస్తే.. సెన్సెక్స్, నిఫ్టీలు 10 శాతానికిపైగా పడిపోయాయి. మరికొద్ది రోజులూ దిద్దుబాటు దిశగానే ఈక్విటీ మార్కెట్లు పయనించవచ్చన్న అంచనాలున్నాయి.ఇదీ సంగతి..దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. వాటిలో చైనా ఉద్దీపనలతో విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ మార్కెట్ నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుపోతుండటం కూడా ఉన్నది. గత నెలలోనే రూ.94,000 కోట్లు తరలిపోయాయి. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటిస్తున్న నిరాశాజనక ఆర్థిక ఫలితాలూ కారణమే. అంతేగాక మదుపరుల లాభాల స్వీకరణ, అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరగడం, డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతుండటం కూడా ఉన్నాయి. సెప్టెంబర్ 27న సెన్సెక్స్ ఆల్‌టైమ్ హై 85,978.25 పాయింట్లను చేరింది. తొలిసారి నిఫ్టీ కూడా 26,277.35 పాయింట్లను తాకింది. అయితే అక్టోబర్ నుంచి మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మొదలైంది. ఈ క్రమంలోనే ఆల్‌టైమ్ హై స్థాయి




నుంచి చూస్తే ప్రస్తుతం సెన్సెక్స్ 8,397.94 పాయింట్లు లేదా 9.76 శాతం కోల్పోయింది. నిఫ్టీ సైతం 2,744.65 పాయింట్లు లేదా 10.44 శాతం పడిపోయింది.




## హైదరాబాద్‌లో అలెగ్రో పరిశోధన కేంద్రం

**500 మంది సిబ్బందిని నియమించుకోనున్న సంస్థ**

హైదరాబాద్, : అమెరికాకు చెందిన మ్యాగ్నెటిక్ సెన్సింగ్ అండ్ పవర్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్(ఐసీ) సొల్యూషన్స్ సంస్థ అలెగ్రో మైక్రోసిస్టమ్స్..హైదరాబాద్‌లో రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్(ఆర్అండ్‌డీ)ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో వినీత్ నార్గోల్‌వాలా మాట్లాడుతూ..అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలోభాగంగానే హైదరాబాద్‌లో నూతన ఆర్అండ్‌డీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు, తెలంగాణలో శక్తివంతమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో భాగమైనందుకు సంతోషంగా ఉన్నదని, అలాగే దేశీయ సెమీకండక్టర్ ఆశయాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. నగరంలో ప్రతిభ కలిగిన ఉద్యోగులకు కొదవ లేదని, అనుకూల ప్రభుత్వ పాలసీలతో ఇక్కడి విస్తరణకు అనుకూలంగా మారిందన్నారు. ప్రస్తుతం ఆర్అండ్‌డీ కోసం 100 మంది ప్రతిభ కలిగిన సిబ్బ ందిని నియమించుకున్నట్లు, సమీప భవిష్యత్తులో ఈ సంఖ్యను 500కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలైన బీఎండబ్ల్యూ, అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థలకు అలెగ్రో మైక్రోసిస్టమ్స్ కీలక విడిభాగాలను సరఫరా చేస్తున్నది.

## డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనం!

**గోల్డ్‌కు ట్రంప్ గుబులు**

**దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు**

**గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల**

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్**

న్యూఢిల్లీ, నవంబర్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చన్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు.

ఎందుకింత ఒత్తిడి?గత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత [illegible] మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లోకి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది.

ఈక్విటీ మార్కెట్లుస్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం. ఉద్రిక్తతలు తగ్గుతాయని..యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది. డాలర్ ఇండెక్స్‌ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడింది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో..అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.

## ప్రియంకానున్న బెంజ్ కార్లు

**జనవరి 1 నుంచి 3 శాతం వరకు పెరగనున్న ధరలు**




న్యూఢిల్లీ, నవంబర్ 15: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్ మరోసారి కార్ల ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించింది.జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం అధికమవడం, ద్రవ్యోల్బణం ఒత్తిడి, నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలను పెంచాల్సి వస్తున్నదని పేర్కొంది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో జీఎల్‌సీ మాడల్ రూ.2 లక్షల వరకు అధికమవనుండగా, టాప్-ఎండ్ మాడల్ మేబ్యాక్ ఎస్680 లగ్జరీ కారు రూ.9 లక్షల వరకు పెరగనున్నది. గడిచిన మూడు త్రైమాసికాలుగా ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా కమోడిటీ ఉత్పత్తుల ధరలు 10 శాతానికి పైగా అధికమయ్యాయని, దీంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు కూడా పెరిగాయని మెర్సిడెజ్-బెంజ్ ఇండియా ఎండీ, సీఈవో సంతోష్ తెలిపారు. డిసెంబర్ 31 లోపు బుకింగ్‌చేసుకున్న వాహనాలకు ఈ ధరల పెంపు నుంచి మినహాయింపు లభించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.45 లక్షల నుంచి రూ.3.6 కోట్ల లోపు పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

## ఫెస్టివ్ సీజన్‌లో డిస్కౌంట్ల ఎఫెక్ట్.

భారతీయులు పండుగల సమయంలోనే తమకు ఇష్టమైనవీ, కుటుంబానికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు.అందునా స్పేసియస్‌గా, కంఫర్టబుల్‌గా ఉండే కార్లపై మోజు పెంచుకుంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పండుగల సీజన్‌లో కార్లు, ద్విచక్ర వాహనాల విక్రయాలు 12 శాతం పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ రావడంతో ద్విచక్ర వాహనాలు పుంజుకున్నాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘాల సమాఖ్య (ఫాడా) తెలిపింది. పండుగల సీజన్ సందర్భంగా గత నెల మూడో తేదీ నుంచి ఈ నెల 13 వరకూ 43 లక్షల యూనిట్ల కార్లు, ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. 2023 ఫెస్టివ్ సీజన్‌లో 38 లక్షల వాహనాలను విక్రయించారు డీలర్లు. దక్షిణ భారతావనిలో ప్రత్యేకించి ఒడిశాలో కురిసిన అకాల భారీ వర్షాల వల్ల 45 లక్షల వాహనాలు విక్రయించాలన్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని ఫాడా తెలిపింది. డీలర్లు అసాధారణ రీతిలో డిస్కౌంట్లు ఆఫర్ చేయడంతో ద్విచక్ర వాహనాల విక్రయాల్లో సుమారు 14 శాతం, కార్ల విక్రయాల్లో ఏడు శాతం గ్రోత్ రికార్డయింది.

గత నెలలో ఫెస్టివ్ సీజన్ కావడంతో కార్ల విక్రయాలు 32.4 శాతం పెరిగాయి.




## త్వరలో మార్కెట్లోకి హెచ్ఎండీ పల్స్ 2 ప్రో

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హెచ్ఎండీ తన హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ను త్వరలో మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ ఫోన్ యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 20వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఏడాది ప్రారంభంలో హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ యూనిసోక్ టీ606 ఎస్వోసీ ప్రాసెసర్, 6.65 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది.

బ్లాక్ ఓషన్, గ్లేసియర్ గ్రీన్, ట్విలైట్ పర్పుల్ రంగుల్లో లభించే హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ ధర రూ.16 వేలు (180 యూరోలు) పలికింది. తాజాగా మార్కెట్లోకి రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ఎల్ఈడీ ఫ్లాష్ తోపాటు స్క్వేర్ షేప్డ్ కెమెరా ఐలాండ్ ప్లస్ డ్యుయల్ రేర్ కెమెరా ఉంటాయి.త్వరలో రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ బ్లూ, గ్రీన్, ఎల్లో కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐపీఎస్ ఎల్‌సీడీ హెచ్డీం డిస్ ప్లే, యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. 20 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో రానున్నది.

# చక్కని ఆరోగ్యం



## స్వీట్స్ అతిగా తినేస్తున్నారా.!

కొంతమంది స్వీట్లను చూస్తే చాలు.. తినకుండా ఉండలేరు. మరికొందరైతే అర్ధరాత్రి వేళ ఆకలేసినా సరే.. ఏదో ఒక స్వీటును కడుపులో వేసేస్తుంటారు. ఈ అలవాటు వల్ల బరువు పెరుగుతామని తెలిసినా సరే నియంత్రించుకోలేక పోతుంటారు! ముఖ్యంగా అమ్మాయిలనైతే తీపినీ దూరంగా ఉంచడం కష్టమే! ఒక్క ముద్ద లోపలికి వెళ్లలేని స్థితిలోనైనా సరే.. ఒక చాక్లెట్, స్వీట్‌కి మాత్రం ప్లేస్ ఇస్తారు. ఇంకా నెలసరి, ఒత్తిడి సమయంలో వాటి నుంచి అమ్మాయిలను దూరంగా ఉంచడం అసాధ్యమేనని చెప్పాలి! రోజూ ఇదే తీరైతేనే పెద్ద సమస్యగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్వీట్లు తినడం తగ్గించుకోవాలని అనుకునేవారికి నిపుణులు కొన్ని టిప్స్ సూచిస్తున్నారు. స్వీట్లు, చాక్లెట్లు ఇలా ఏవైనా సరే కళ్ల ముందు కనిపిస్తూ ఉంటే నోరు కట్టేసుకోవడం సాధ్యమా చెప్పండి? అందుకే ముందుగా వీటిని కళ్లెదుట లేకుండా చూసుకోవాలని సలహా ఇస్తున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మనసు అటువైపు మళ్లకుండా ఉంటుందని చెబుతున్నారు. అయినా సరే స్వీట్లు తినాలనిపిస్తే కాస్త నీటిని తాగాలని సలహా ఇస్తున్నారు. అలా అని గ్లాసంతా ఒకేసారి పైకెత్తేయకుండా.. సిప్ చేస్తున్నట్టుగా కొద్ది కొద్దిగా తాగితే తీపి తిన్న సంతృప్తే కలుగుతుందట. ఇవే కాకుండా చూయింగ్ గమ్ నమలడం, స్నేహితులతో మాట్లాడడం లేదా కాసేపు వేగంగా నడవడం లాంటివి చేయాలట. ఇవన్నీ మనసుకు ఆనందాన్ని కలిగించి దృష్టి మళ్లేలా చేస్తాయని నిపుణులు అంటున్నారు. ఇవన్నీ చేసినా సరే.. ఆకలేసి మనసు తీపికేసి లాగుతోంటే మాత్రం ఏదైనా పండు, ఖర్జూరం, నట్స్‌ను తింటే సరిపోతుందని పేర్కొన్నారు. లేదంటే చక్కగా వేడినీటి స్నానం చేస్తే తీపి ఆలోచననే మాయం అవుతుందంటున్నారు.

## డయాబెటిస్ రోగులకు ఇవి వరం



ఉదయాన్నే ఆరోగ్యకరమైన పదార్థాలు తినాలని, దాని వల్ల రోజంతా శరీరంలో శక్తి ఉంటుందని చెబుతారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. లేకపోతే రక్తంలో చక్కెర శాతం పెరిగి.. అత్యవసర వైద్య పరిస్థితికి దారితీస్తుంది.. అందుకే.. మధుమేహ వ్యాధిగ్రస్తులు కొన్ని ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. ఉదయం పూట తినే కొన్ని ఆహారాల వల్ల చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, డయాబెటిక్ రోగులు రక్తంలో చక్కెరను పెంచని అదేవిధంగా శరీరంలో శక్తిని కూడా నిర్వహించే వాటిని తినాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు.. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డయాబెటిస్ ఉన్నవారు ఈ నాలుగు ఆహార పదార్థాలను ఖాళీ కడుపుతో తింటే షుగర్ పెరగదు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయాన్నే కొన్ని విషయాలను పాటిస్తే.. రక్తంలో చక్కెర పెరగదు.. ఇంకా నియంత్రణలో ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ప్రోటీన్లు, విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ సరైన మొత్తంలో ఉండే వాటిని తినాలని సూచిస్తున్నారు. డయాబెటిక్ రోగులు ఖాళీ కడుపుతో ఏమి తినాలి.. ఏం తాగాలి అనే విషయాలను తెలుసుకుందాం.. ఉసిరి: మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం అల్పాహారం తీసుకునే ముందు నిమ్మకాయ, ఉసిరి రసం త్రాగాలి. ఇది అసలైన ఆల్కలీన్ డ్రింక్.. ఇది మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీంతో రోజంతా షుగర్ లెవల్ బాగానే ఉండటమే కాకుండా జీర్ణక్రియ కూడా సజావుగా సాగుతుంది. దాల్చిన చెక్క నీరు: దాల్చిన చెక్కను టీ తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే మీరు షుగర్ లెవెల్‌ను తగ్గించుకోవాలనుకుంటే, ఉదయం ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తాగడం ద్వారా కూడా షుగర్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, దాల్చిన చెక్కను హెర్బల్ టీతో కూడా తీసుకోవచ్చు. మొలకెత్తిన పెసలు: చక్కెరను నియంత్రించడానికి, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం చాలా మంచి ఎంపికగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో, మీరు ఉదయాన్నే చిరుతిండిగా మొలకెత్తిన పెసరపప్పును తీసుకోవాలి. ఇందులో ఫైబర్ కూడా ఉంటుంది.. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. మీరు వీటిని ఉడికించి తినడం కూడా మంచిదే.. మెంతి గింజల నీరు: డయాబెటిస్ లో మెంతి నీరు ఉత్తమ ఎంపిక.. ఇది రోజులో కార్బోహైడ్రేట్ల శోషణను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఆపై ఈ గింజలను నీటితో నమిలి తినండి. దీంతో బ్లడ్ షుగర్ ను చాలా వరకు అదుపులో ఉంచుకోవచ్చు.

## రెగ్యూలర్‌గా తింటే ఇక విటమిన్లు ఖనిజాల కోసం వెతకన్నక్కర్లేదు.. !

నేటి కాలంలో చాలా మంది ఆరోగ్యంపై కేర్ తీసుకుంటున్నారు. వాతావరణ కాలుష్యంతో పాటు నాణ్యమైన ఆహారం లభించకపోవడం వల్ల కొన్ని ప్రత్యేక పదార్థాలను తీసుకోవాలని కోరుకుంటున్నారు. వీటిలో పండ్లు ప్రధానమైనవి. వైద్యులు సైతం కొన్ని సందర్భంగాల్లో రోజూ తినే ఆహారం కంటే పండ్లను తీసుకోవాలని చెబుతూ ఉంటారు. వీటి వల్ల తక్షణ ఎనర్జీతో పాటు అనేక పోషకాలు శరీరానికి అందుతాయి. అయితే కొన్ని పండ్లలో విటమిన్లు ఉంటాయి..మరికొన్నింటిలో ఖనిజాలు ఉంటాయి. కానీ ఈ కాయలో మాత్రం బోలెడ్ విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఈ ఒక్క కాయను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల భారీగా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటంటే? ఆరోగ్యం కోసం కొందరు ఎక్కువగా ఖర్చు చేస్తుంటారు. ప్రోటీన్లు కావడానికి ఏవేవో పదార్థాలు తీసుకుంటారు. కానీ కాయలు, పండ్లల్లో ఉన్న ప్రయోజనాలు ఎంత ఖర్చు చేసినా.. మిగతా పదార్థాల్లో లభించవు. అయితే మార్కెట్లో రెగ్యులర్ గా ఎప్పటికీ అందుబాటులో ఉండే కీర దోశలో ఊహించనన్ని పోషకాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. అందుకే ఇవి మార్కెట్లో కనిపించినా పెద్దగా పట్టించుకోరు. కానీ కుకుంబర్ లో ఉన్న ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తేమాత్రం అస్సలు విడిచిపెట్టరు. ఇంతకీ ఇందులో ఉన్న ఖనిజాలు, విటమిన్లు ఏంటంటే? కీర దోశలో మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఖనిజాలను తీసుకోవడం వల్ల శరీరాన్ని క్రమ పద్ధతిలో ఉంచుతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ కాకుండా కాపాడుతాయి. అంతేకాకుండా కొన్ని జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల అధిక బరువు పెరుగుతున్నారు. ఈ బరువు తగ్గడానికి కీర దోశ మంచి ఔషధంలా ఉపయోగపడుతుంది. ఎలాంటి డైజేషన్ లేకుండా కడుపు నిండినట్లు ఉండడానికి ఇది మంచి ఫ్రూట్ గా పనిచేస్తుంది. రెగ్యులర్ గా కుకుంబర్ తీసుకోవడం వల్ల గుండె సమస్య నుంచి బయపడొచ్చు. ఇది తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది. రక్తకణాల్లోఎలాంటి ఆటంకం లేకుండా చూసుకుంటుంది. కొందరు సాయంత్రం ఆహారానికి బదులు ఇతర టిఫిన్లు చేస్తుంటారు.



## పెదవులు పగులుతున్నాయా?



సాధారణంగా చలికాలంలో పెదవులు పగిలిపోతాయి. కానీ కొందరికి ఏ సీజన్‌లో అయిన కూడా పెదవులు పగిలిపోతుంటాయి. కాస్త వాతావరణం మారితే చాలు ఇక పెదవులు పగిలిపోతాయి. దీంతో పెదవులు చాలా మంటగా ఉంటాయి. ఏ పదార్థాన్ని అయిన తినలేరు. కాస్త కారం తిన్న చాలు మంటగా అనిపిస్తుంది. కొందరు ఎల్లప్పుడూ కూడా పెదవులకు లిప్‌బామ్ వాడుతుంటారు. అయిన కూడా పెదవుల సమస్య తగ్గదు. శరీరానికి సరిపడా ఆహారం తీసుకోకపోయిన కూడా కొందరి పెదవులు పగిలిపోతాయి. అయితే పెదవులు ఇలా ఎప్పుడూ పగుళ్లతో ఉంటే ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీనివల్ల కొన్ని అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. శరీరానికి సరిపడా వాటర్ తీసుకోవాలి. లేకపోతే ఆరోగ్య విషయంలో తప్పకుండా ఇబ్బందులు ఎదుర్కొంటారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరు ఆరోగ్యమైన ఫుడ్ కూడా తీసుకోరు. దీంతో విటమిన్లు బాడీకి అందక వాటి వల్ల కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. అయితే ఎన్ని చిట్కాలు పాటిస్తున్న కూడా పెదవులు పగుళ్లు వస్తుంటే మీలో ఏదో లోపం ఉన్నట్లేనని నిపుణులు చెబుతున్నారు. మరి పెదవులు పగళ్లు రావడం వల్ల వచ్చే సమస్యలేంటో ఈ ఆర్టికల్‌లో చూద్దాం. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న కూడా పెదవులు పగుళ్లు వస్తుంటే విటమిన్ లోపం తప్పకుండా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలంలో పెదవులు పగుళ్లు వస్తే పర్లేదు. కానీ వేసవి కాలంలో కూడా పెదవులు పగుళు వస్తే తప్పకుండా ఇదే కారణమని వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా విటమిన్ బి2 లోపం వల్ల పెదవులు ఎక్కువగా పగుళు వస్తాయి. ఈ విటమిన్ బాడీలో తక్కువగా ఉంటే పెదవులు పగిలిపోవడం, చర్మం పొడిబారడం, నోటిపూత వంటి సమస్యలు వస్తాయి. దీన్ని తగ్గించుకోవాలంటే ఆహారంలో మార్పులు చేయాలి. పోషకాలు ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినాలి. ముఖ్యంగా పాల ఉత్పత్తులను తీసుకోవాలి.

## పైనాపిల్ అతిగా తింటున్నారా..?



ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా రకరకాల పండ్లను తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ప్రయత్నిస్తూ ఉంటారు.అలాంటి వాటిలో పైనాపిల్ కూడా ఒకటి..అయితే ఇది తినడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని వైద్యులు కూడా తెలియజేస్తూ ఉంటారు.. అయితే ఇది కొన్నిసార్లు ఎక్కువగా తినడం వల్ల అనారోగ్య సమస్యలను కూడా తెచ్చి పెట్టేలా చేస్తుందట .ముఖ్యంగా ఇందులో ఉండే పోషకాలు ఈ పండులో ఉన్న తీపి పులుపు తినడానికి చాలామంది మక్కువ చూపుతారు. అతిగా తినడం వల్ల ఏం జరుగుతుందో చూద్దాం. పైనాపిల్ లో విటమిన్ – చాలా పుష్కలంగా లభిస్తుంది పైనాపిల్ లో ఉన్న బ్రోమోలైన్ ఎంజైమ్ కూడా చాలా శరీరానికి ఉపయోగపడుతుంది . పైనాపిల్ మధుమేహ వ్యాధి గ్రహస్తులు తింటే కచ్చితంగా వారికి షుగర్ లెవెల్స్ పెరుగుతాయట. వీటిని తినడం వల్ల కూడా సడన్గా ఆరోగ్యమనేది అనారోగ్య బారిన పడుతుందట. అందుకే షుగర్ వ్యాధి గ్రహస్తులు వీటికి దూరంగా ఉంటారు. అయితే కొంతమంది పైనాపిల్ ఎక్కువగా తింటూ ఉంటారు.. అలాంటి వారికి పైనాపిల్ను తినడం వల్ల వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయి ఇప్పుడు చూద్దాం. పైనాపిల్ తినడం వల్ల ఉన్న వారిలో కడుపులో అల్సర్ మరియు అసిడిటీ సమస్య వస్తుందట. ఈ పండు తీసుకోవడం వల్ల ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుందట. రాత్రిళ్ళు సమయంలో ఎవరు కూడా ఈ పైనాపిల్ పండుని తినకూడదట.

## పిల్లలకు ఈ ఆహారాలను ఇవ్వవద్దు



ఆవు పాలు ఆరోగ్యానికి చాలా మంచివి కాబట్టి చిన్నపిల్లల నుంచి పెద్ద వారి వరకు చాలా మంది వీటిని తీసుకుంటారు. అయితే వీటిని తీసుకోవడం వల్ల పెద్దలకు మంచిది. కొన్ని సార్లు పిల్లలకి కూడా చాలా మంచిదే. కానీ సంవత్సరంలోపు వయసున్న పిల్లలకి మాత్రం ఈ ఆవు పాలు మంచిది కాదు. దీని వల్ల పిల్లలకు జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఐదు సంవత్సరాల పిల్లల వరకు కూడా ప్రాసెస్డ్ మీట్ ఇవ్వకూడదు. ఈ ఆహారంలో సోడియం ఉంటుంది. అంతేకాదు పిల్లలకి హాని కలిగించే అన్‌హెల్దీ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.

సోడా, ఫ్రూట్ జ్యూస్ కూడా ఆరోగ్యానికి మంచిది కాదు అంటున్నారు నిపుణులు. వీటిని ఇవ్వడం వల్ల పిల్లలకి ఊబకాయం వస్తుంది. దంతాల సమస్యలు వస్తాయి. పిల్లలకు నాలుక మీద తేనెని రాస్తారు. ఇలా చేయడం మంచిది కాదు. పుట్టిన పిల్లలకే కాదు.. సంవత్సరం, రెండేళ్ళ పిల్లలకి కూడా ఈ తేనె ఇవ్వవద్దు. తేనెలో టాక్సిక్ బ్యాక్టీరియాలు ఉంటాయి. ఇవి పిల్లలపై నెగెటీవ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది సో జాగ్రత్త. ఫ్రై చేసిన ఫుడ్స్ ను కూడా పిల్లలకు దూరంగానే ఉంచండి. వీటిని ఎక్కువగా నూనెలో ఫ్రై చేస్తారు. ఇవి ఆరోగ్యానికి ఎవరికి మంచివి కావు అంటున్నారు నిపుణులు. వీటి వల్ల బాడీలో ట్రాన్స్ ఫ్యాట్ పెరిగుతుంది. దీంతో పిల్లలకి అనేక చాలా సమస్యలు వస్తాయి. బరువు పెరుగుతుంటారు. పిల్లలకు ఫాస్ట్ ఫుడ్ ను కూడా ఇవ్వవద్దు. టీ, కాఫీలను కూడా మీ పిల్లలకు అలవాటు చేయించవద్దు. ఈ టీ, కాఫీలు పెద్ద వారికి కూడా మంచిది కాదు. ముఖ్యంగా అతిగా టీ, కాఫీలు తీసుకునే వారికి అసలు మంచిది కాదు. చాలా సమస్యలు వస్తాయి. అయితే కాఫీలోని కెఫిన్ పిల్లలకు మంచిది కాదట. ఇది నాడీ వ్యవస్థపై నెగెటీవ్ ఎఫెక్ట్‌ని చూపిస్తుంది అంటున్నారు నిపుణులు. నిద్రలేమి సమస్య వస్తుంది. కాబట్టి, 12 ఏళ్ళలోపు చిన్నారులకి కాఫీ టీ లు ఇవ్వకపోవడమే చాలా మంచిది.

## ఉప్పు ఎక్కువ తింటున్నారా..?



మనం రోజు తీసుకునే ఆహారం లో ఉప్పు అనేది కీలకం గా ఉంటుంది . ఉప్పు లేని ఆహారం తినడం ఎంతో కష్టం గా ఉంటుం ది . వండేటప్పు డు ఉప్పు కాస్త తక్కువ అయి నా ఆ తర్వాత మళ్లీ వంటల్లో రుచి తక్కువ అయింది అని మళ్లీ ఉప్పు ని వేసుకునే వారు అనేక మంది ఉంటారు. ఇక పోతే కొంత మంది ఉప్పు ను చాలా తక్కువ గా తీసుకుంటూ ఉంటారు. కానీ మరి కొంత మంది మాత్రం ఉప్పు ను చాలా ఎక్కువ మోతాదులో రోజు వారి ఆహారంలో తీసుకుంటూ ఉంటారు. ఇకపోతే ఉప్పును ఎక్కువ తీసుకునే వారిలో బ్లడ్ ప్రెజర్ అధికం అవుతుంది అని , ఉప్పును ఎక్కువ తీసుకునే వారికి అధికంగా బ్లడ్ ప్రెజర్ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది అని కొన్ని అధ్యయనాలు చెప్పిన విషయం మనకు తెలిసిందే. అలాగే జనాలు కూడా బ్లడ్ ప్రెజర్ సమస్యలు వస్తాయి అని ఉప్పును తక్కువ తీసుకునేవారు కూడా ఉన్నారు. ఇక తాజాగా ఓ అధ్యయనం ప్రకారం ఉప్పును రోజు వారి ఆహారంలో ఎక్కువ తీసుకునే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అసలు విషయం లోకి వెళితే ... తాజాగా యునైటెడ్ కింగ్డమ్ లో పరిశోధనలు చేపట్టారు. అందులో భాగంగా లక్షల మంది ఆహారపు అలవాట్లను పరిశీలించగా అందులో ఉప్పు ఎక్కువగా తినేవారు గ్యాస్ట్రిక్ క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఆ అధ్యాయం ద్వారా గుర్తించారు. దాని ద్వారా రుచి కోసం రోజు వారి ఆహారంలో ఇప్పుడు ఎక్కువ ఉప్పు తీసుకునే వారికి బ్లడ్ ప్రెజర్ ప్రాబ్లం తో పాటు ఎంతో కఠినమైన క్యాన్సర్ వ్యాధి కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు యూకే వారు ఓ అధ్యయనాన్ని విడుదల చేశారు.

# సినిమా



## నాకు ఏం తెలియదు..

## ది రానా దగ్గుబాటి షో ట్రైలర్ వచ్చేసింది

టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి  కాంపౌండ్ నుంచి టాక్ షో సందడి చేయబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ది రానా దగ్గుబాటి షో ట్రైలర్‌ను విడుదల చేశారు. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ ఇంట్రో మొదలుపెట్టాడు రానా. ఆ తర్వాత షోలోకి గెస్టులుగా నాగచైతన్య, శ్రీలీల, సిద్ధు జొన్నలగడ, నాని, ప్రియాంకా ఆరుళ్ మోహన్, ఎస్ఎస్ రాజమౌళి, తేజ సజ్జా దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్లు ఎంట్రీ ఇచ్చారు. స్టార్ సెలబ్రిటీలతో టాక్ షో ఉండబోతున్నట్టు రానా తెలియజేశాడు. రానా అండ్ సెలబ్రిటీల స్టైల్‌లో సాగే ఈ సిరీస్ నవంబర్ 23న అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. ఫిల్టర్ చేయని, స్క్రిప్ట్ లేని.. మరిచిపోలేనిది.. అంటూ విడుదల చేసిన ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతోంది. రానా చేయబోయే షోలో రొటీన్ అంశాలే ఉండబోతున్నాయా.. ? లేదా ప్రేక్షకులకు కొత్త యాంగిల్ ఏమైనా చూపించడబోతున్నాడా..? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.



## డాకు మహారాజ్‌గా బాలకృష్ణ

## గూస్‌బంప్స్ తెప్పిస్తోన్న టైటిల్ టీజర్

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఎన్‌బీకే 109 బాబీ దర్శకత్వం వహిస్తున్న  ఈ చిత్రానికి డాకు మహారాజ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్‌బీకే 109 టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ రానే వచ్చేసింది. ఈ కథ వెలుగును పంచే దేవుళ్లది కాదు.. చీకటిని పంచే రాక్షసులది కాదు.. ఆ రాక్షసులనే ఆడించే రావణుడిది కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసే ఒక రాజుది.. గండ్రగొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది.. డాకు డాకు మహారాజ్ అంటూ సాగుతున్న టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## నెక్స్ట్ అజిత్ కుమార్‌తో.. కంగువ డైరెక్టర్ శివ కొత్త ప్లాన్!



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ సిరుత్తై శివ  తాజాగా కంగువ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. సూర్య టైటిల్ రోల్‌లో నటించిన ఈ పీరియాడిక్ డ్రామా ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయిందని ఇప్పటివరకు వచ్చిన టాక్, రివ్యూస్ చెబుతున్నాయి. కాగా కంగువ దర్శకుడి కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ప్రకారం అజిత్‌కుమార్‌తో చేయనున్న ఏకే 64 ప్రాజెక్టును శివ 2025 ఏప్రిల్‌లో మొదలుపెట్టబోతున్నాడట. అంతేకాదు 2025 ఇయర్ ఎండింగ్‌లోపే సినిమాను పూర్తి చేసి 2026 పొంగళ్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నట్టు కోలీవుడ్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. అనంతరం కంగువ సీక్వెల్‌పై ఫోకస్ పెట్టబోతున్నట్టు ఇండస్ట్రీ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అజిత్ కుమార్ ప్రస్తుతం మగిజ్ తిరునేని దర్శకత్వంలో విదాముయార్చి సినిమా చేస్తున్నాడు. ఏకే 62గా వస్తోన్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీని 2025 జనవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63ను కూడా లైన్‌లో పెట్టాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో రాబోతుంది.



## ఫేక్ హీరో బెటర్.. చైతూ జొన్నలగడ్డ లుక్ వైరల్

బబుల్ గమ్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు సిద్ధు జొన్నల గడ్డ సోదరుడు చైతు సిద్ధు జొన్నల గడ్డ  చైతూ రైటర్‌గా ధార్కారి MM పార్ట్ 2ను ప్రకటించగా.. ఇప్పటికే డిజైన్ చేసిన ప్రీ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి రాజ్ విరాట్ దర్శకత్వం వహిస్తున్నాడు.  ఇది పాన్ ఇండియా సినిమా కాదు. పాన్ మసాలా సినిమా అని ప్రీ లుక్‌తో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్.

చైతూ జొన్నలగడ్డ బర్త్ డే సందర్భంగా టైటిల్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఈ చిత్రానికి మోసెస్ మానిక్‌చంద్(పార్టు 2) టైటిల్ ఖరారు చేశారు. రియల్ విలన్ ఫేక్ హీరో కంటే బెటర్. టౌన్‌లో కొత్త డాన్ మోసెస్ మానిక్‌చంద్‌ను మీట్ అవ్వండి.. అంటూ సోఫాలో కూర్చున్న చైతూ మెడ నిండా బంగారు ఆభరణాలు, స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఈ చిత్రానికి చైతూ జొన్నలగడ్డ కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. చైతూ జొన్నలగడ్డ నాని నటిస్తోన్న హిట్ 3లో కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి ఓ వైపు యాక్టర్‌గా, మరోవైపు రైటర్ తనను తాను నిరూపించుకునే పనిపై పూర్తి ఫోకస్ పెట్టాడని అర్థమవుతోంది.




## నో ప్రమోషన్స్.. హయ్యెస్ట్ గ్రాసర్‌గా విజయ్ ది గోట్ అరుదైన రికార్డ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్  కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం ది గోట్ దళపతి 68గా తెరకెక్కిన ఈ చిత్రానికి వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు.  ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. .  ఈ మూవీ సెప్టెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ది గోట్ 2024 (ఇప్పటివరకు)లో హయ్యెస్ట్ గ్రాసర్ సాధించిన తమిళ సినిమాగా రికార్డుల్లో నిలిచింది. ఓవర్సీస్, కర్ణాటక, నార్త్ఇండియా, వరల్డ్‌వైడ్‌గా ఇదే ట్రెండ్‌ను క్రియేట్ చేయడం విశేషం. ఆడియో లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ప్రమోషనల్ టూర్స్, ఓవర్సీస్ ప్రమోషన్స్, నార్త్ఇండియా మల్టీప్లెక్స్ విడుదల లాంటివేమీ లేకుండా.. 4 వీక్ ఓటీటీ అగ్రిమెంట్‌తో వరల్డ్‌వైడ్‌గా రూ.460 కోట్లు గ్రాస్ సాధించి అరుదైన రికార్డుతో వార్తల్లో నిలిచింది ది గోట్. విజయ్ క్రేజ్ ఎలా ఉందో చెప్పేందుకు ఈ ఒక్క ఉదాహరణ చాలనడంలో ఎలాంటి సందేహం లేదు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కించగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.

# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..

-మొదటిపేజీ తరువాయి

తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు



కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ – ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.

ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్ పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. లగచర్ల బాధితులతో కలిసి బీఆర్ఎస్ నేతలు కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను శనివారం కలిశారు. కమిషన్ చైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నేతలు కోరారు. అనంతరం సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్, అధికారులపై దాడి చేశారని అమాయకులైన రైతులపై అక్రమ కేసులు పెట్టారని, దాడి చేశారని మండిపడ్డారు. రేవంత్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమి మాత్రమే ఉందా ? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారం , దూరంకారం గిరిజనులపై చూపిస్తున్నాడని మండిపడ్డారు. భూమిపుత్రుల భూములను గుంజుకొనే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. వారి కడుపుకాలి తిరగపడితే వారిపై హత్యాయత్నం కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫార్మా సిటీ ప్రయత్నాన్ని విరమించుకొని.. గిరిజనులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తున్నామని.. కానీ, ఒక కలెక్టర్ అక్కడికి వెళ్తే ఒక్క పోలీస్ అధికారి లేకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటలిజెన్స్ ఏమైంది ? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కక్ష రాజకీయాలు మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

**దాడులు చేసిన పోలీసులపై కేసులు పెట్టాలి :**



**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

లగచర్లలో దాడి జరిగింది అధికారులపై కాదని.. గిరిజన ప్రజల మీద అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన మహిళలపై దాడులు చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని కమిషన్‌ను కోరారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. గిరిజన ప్రజల పై లైంగిక దాడులు చేశారని మహిళలు చెపుతున్నారని.. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీకి కమిషన్ వ్యతిరేకం కాదన్నారు. భూములు కోల్పోతున్న గ్రామస్తులు తమను కలిశారని.. భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు అంబేద్కర్ కల్పించారని.. లగచర్ల గ్రామంలో కమిషన్ త్వరలో పర్యటిస్తుందని.. కమిషన్ ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటుందని.. అన్యాయం జరిగితే కమిషన్ అసలు ఊరుకోదన్నారు. అధికారులపై జరిగిన దాడులు కమిషన్ ఖండిస్తుందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి కులగణన?

-మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు ఉద్యోగులు సెలవులు పెట్టారు. టిక్కెట్లు దొరకని, డబ్బు పెట్టుకోలేని వారు మహారాష్ట్ర నుంచి సైకిల్ తొక్కుకుంటూ తెలంగాణ వచ్చి సర్వేల్లో పాల్గొన్నారు. లండన్, గల్ఫ్ దేశాల నుంచి విమానాల్లో వచ్చి మరీ సర్వేలో పాల్గొన్నారు.ఆ రోజు సర్వే సమయానికి ఇంట్లో లేకపోతే మనం తెలంగాణ వాళ్లం కాకుండా పోతాం అనేంతగా దాని గురించి ప్రచారం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్య, వృత్తి సంబంధ అంశాలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం కావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.దీంతో 3.85 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించి, కోటీ ఆరు లక్షల ఫారాలు ప్రింట్ చేసి, తెలంగాణలో ఎవరూ సర్వే మిస్ కాకూడదంటూ భారీ ఎత్తున ప్రచారం చేసి, 8 అంశాలపై 94 ప్రశ్నలతో విస్తృతంగా చేసిన సర్వే అది.ఆ సర్వేలో కోటి మూడు లక్షల కుటుంబాలు పాల్గొన్నాయని అంచనా. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించి, దాదాపు 25 వేల మంది డేటా ఎంట్రీ సిబ్బందిని ఉపయోగించి, మనుషులకున్న భూముల నుంచి రోగాల వరకూ సమాచారం సేకరించి, క్రోడీకరించి, వాడుకోవడానికి వీలుగా భద్రపరిచారు.భారతదేశ చరిత్రలో ఎక్కడా ఇంత పకడ్బందీగా, ఇంత విస్తృతంగా, ఒకేరోజు సర్వే జరగలేదని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) తమ శిక్షణా తరగతుల్లో చెప్పేంతగా జరిగిన సర్వే అది. లిమ్కా బుక్ రికార్డులకూ ఎక్కిన సర్వే అది. ప్రభుత్వ రంగ సాఫ్ట్ వేర్, డేటా ఇన్ఫర్మేటిక్స్ విభాగం వారికి అయితే అదొక కేస్ స్టడీ.ఈ సర్వేపై కోర్టుల్లో పదుల సంఖ్యలో కేసులు కూడా వేశారు.ఆ సర్వేల ఫారాల ప్రింటింగుకే 6 కోట్లరూపాయలు ఖర్చయింది. డేటా ఎంట్రీకి కాలేజీల గదులు వాడుకున్నారు. సర్వే చేసిన వారంతా ప్రభుత్వ సిబ్బంది కాబట్టి అదనపు ఖర్చు లేదు. సిబ్బంది జీతాలు, డేటా స్టోరేజీ, డేటా ఎంట్రీలు మినహా మొత్తంమ్మీద 34 కోట్ల వరకూ ఖర్చు అయిందని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ అంచనా.అయితే, ఈ సర్వే కోసం ఎంత ఖర్చు చేశారో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు.ఆ సర్వేపై కోర్టులో కేసులు ఉండటం వల్లనే బీఆర్ఎస్ పార్టీ బయట పెట్టలేదు. కోర్టులే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చెప్పాయి. కానీ ఆ సమాచారాన్ని ప్రభుత్వం తన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం విస్తృతంగా ఉపయోగించింది. దేశంలో ఎవరూ పెట్టనన్ని పథకాలు తెలంగాణలో ప్రారంభం కావడానికి అదే కారణం. గొర్లు, బర్లు నుంచి రైతు బంధు వరకూ పథకాలన్నీ ఆ సర్వే వల్లనే వచ్చాయి. దానివల్లే తెలంగాణలో తలసరి ఆదాయం పెరిగింది" అని బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ చెప్పారు.అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కాని, ఇప్పటి రేవంత్ ప్రభుత్వం కాని ఆ సర్వే సమాచారం బయట పెట్టలేదు. గతంలో ఆ సర్వే గురించి ఎన్నోసార్లు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు దాని గురించి మాట్లాడటం మానేసి, మళ్లీ అలాంటి సర్వేనే మొదలు పెట్టారు."కేసీఆర్ పాలనలో సమగ్ర సర్వే పేరుతో ఒకటి చేయించారు. ఆ రిపోర్ట్ ఏమైంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ రిపోర్టును బయట పెట్టవచ్చు కదా. ఒక రిపోర్ట్ ఉండగా మళ్లీ బీసీ గణన ఎం దుకు, కులాలు మారతాయా? ఇదంతా టైమ్ పాస్ వ్యవ హారం" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు .గతంలో చేసిన సర్వేని ఈ ప్రభుత్వం వాడుకోవచ్చు. కానీ అలా చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని రేవంత్ భయం. రిజర్వేషన్ కేసుల విషయంలో కోర్టులకు కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఇస్తే సరిపోతుంది. కానీ కేసీఆర్ హయాంలో వచ్చిన డేటా ఆధారంగా తాను నిర్ణయాలు తీసుకోకూడదన్న కారణంతోనే కొత్త సర్వే చేపట్టారు. ఈ సర్వే లోపభూయిష్టమైనది. ఇది కోర్టుల్లో నిలబడని సర్వే" అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర కుటుంబ సర్వే పేరిట వివరాలు సేకరించారు. ఆ వివరాలు నాడు కేసీఆర్ బయటపెట్టలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేందుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా సర్వే చేపడుతున్నట్లుగా కనిపిస్తోంది. కుల గణన సర్వే రిపోర్టుకు సంబంధించి కోర్టులో ఇబ్బందులు తలెత్తితే దోషులు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే" అని బీజేపీ నాయకుడు కాసం వేంకటేశ్వర్లు అన్నారు.బీఆర్ఎస్ సర్వే సమాచారం బయట పెట్టకపోవడానికి హైకోర్టు కేసు ఒక సాకు మాత్రమే, అనధికారికంగా ఆ సమాచారం చాలా మందికి ఇచ్చారు. పైగా అది అశాస్త్రీయ సమాచారం. ఇక రేవంత్ చేపడుతున్న సర్వేలో ప్రశ్నలు కూడా అశాస్త్రీయమే. బీసీల్లో ఏ తరం వారు ఎందరు చదువుకున్నారు? అనే సమాచారం అందులో లేదు. ఎందరు వలస పోతున్నారు అనే సమాచారం కూడా అందులో లేదు. హడావుడిగా చేస్తున్నారు. ఈ రెండు సర్వేలతో బీసీల నిజమైన స్థితిగతులు తేలవు. ఇందులో ఉపకులం ప్రస్తావన లేదు. రాహుల్ చెప్పారని చేస్తున్నారు తప్ప రేవంత్‌కి చిత్తశుద్ధి లేదు" అని సీనియర్ పాత్రికేయుడు దుర్గం రవీందర్ అన్నారు .

## లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

-మొదటిపేజీ తరువాయి

లింగ్యానాయక్, తాండూరు సబ్–కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సీరియస్ తీసుకున్న పోలీసులు.. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు.. లగచర్ల దాడిలో పోలీసులు మొత్తం 47 మంది నిందితులను గుర్తించగా.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మరో 21 మందిని రిమాండ్ చేశారు. దాడిలో కీలకంగా వ్యవహరించిన సురేశ్‌రాజ్, దేవదాస్, గోపాల్‌నాయక్, విజయ్, విఠల్ పరారీలో ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అరెస్ట్‌ల నేపథ్యంలో ఆ మూడు గ్రామాల్లో నిశబ్ద వాతావరణం చోటు చేసుకుంది. ఈ దాడిలో సురేష్ ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. సురేశ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడని, దాడికి ముందు.. ఆ తర్వాత కూడా అతడి ఫోన్ నుంచి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో 42 సార్లు మాట్లాడినట్లు కాల్‌డేటా రికార్డ్ (సీడీఆర్) ద్వారా గుర్తించారు. సురేశ్ తనకు ఫోన్ చేసిన విషయం వాస్తవమేనని, భూసేకరణకు వచ్చిన అధికారులతో శాంతంగా మాట్లాడాలని సూచించినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

## అసలు మీ స్టాండ్ ఏంటి?

-మొదటిపేజీ తరువాయి

అయినా నిజం మాట్లాడాలి. ఆ దేవుని సాక్షిగా వాస్తవాలు చెప్పాలి. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకొచ్చావా..? మీరు అసలు తెలంగాణ బిడ్డేనా.. మీరు ఒక్కసారి డీఎన్ఏ పరీక్ష చేసుకోండి. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లు ఎలా పాస్ అయ్యిందో మీకు తెలుసా..? ఆ రోజులు మరచిపోయారా అని' మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు.

**అసలు మీ స్టాండ్ ఏంటి..**

'రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును మీరు వ్యతిరేకిస్తున్నారా..? ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన అధికారులతో ప్రవర్తించేది అలాగేనా..? జిల్లా మేజిస్ట్రేట్ అయినా కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తారా..? ఆ దాడిని ఖండించని మీరు కేంద్రమంత్రిగా ఉండే అర్హత కోల్పోయారు. కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారు, చేయించిన వారిని వదిలే ప్రసక్తే లేదు. ఈ ఘటనపై మీ వైఖరి ఏంటో చెప్పాలి. మీ పార్టీ స్టాండ్ ఏంటో బహిరంగ పరచాలి. కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశావ్. ఎంపీగా సికింద్రాబాద్‌కు ఏం చేశావ్. ఇదే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని' పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ఎమర్జెన్సీ ల్యాండ్.. ఏం జరిగిందంటే




హైదరాబాద్, నవంబర్ 16: విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానంలో బాంబు పెట్టారంటూ కాల్ రావడంతో అధికారులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు వెళ్తున్న విమానంలో బాంబు ఉందంటూ సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. సీఐఎస్ఎఫ్ అధికారులతో పాటు మిగిలిన అధికారులు పూర్తిస్థాయిలో విమానాన్ని తనిఖీలు చేశారు. అత్యవసరంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దాదాపు గంటకు పైగా అధికారులు విమానాన్ని పూర్తిస్థాయిలో సోదాలు చేశారు. అయితే విమానంలో ఎలాంటి బాంబు లేదని.. ఆ కాల్ ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. మరోవైపు ఓ ప్రయాణికుడు కూడా విమానంలో బాంబు పెట్టారని చెప్పడంతో అతడిని కూడా ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే గత రెండు వారులుగా శంషాబాద్ విమానాశ్రయానికి ఐదోసారి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అలాగే దేశవ్యాప్తంగా కూడా వరుసగా ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అందులో భాగంగానే శంషాబాద్ విమానాశ్రయానికి దాదాపు ఐదు సార్లు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఈరోజు కూడా బాంబు బెదిరింపు కాల్ రావడంతో.. ప్రయాణికులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని చెబుతూ వారిని విమానంలో నుంచి దింపేసిన తర్వాత పూర్తిస్థాయిలో తనిఖీలు చేశారు. అయితే బాంబు లేకపోవడంతో పాటు ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. అలాగే కాల్ చేసిన వ్యక్తితో పాటు సదరు ప్రయాణికుడిని కూడా అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

మొదటిపేజీ తరువాయి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు తీవ్ర విమర్శలు గుప్పించారు. లగచర్లపై బీఆర్ఎస్ చేసిన దుర్మార్గపు చర్యలు బయటపడ్డాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తండ్రి చాటు పిలగాడని విమర్శించారు. ఇవాళ(శనివారం) సీఎల్పీ మీడియా సెంటర్‌లో మందుల సామెలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కేటీఆర్ అరాచకం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాకముందు మీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. రాబందుల రాజ్యం కేసీఆర్ కుటుంబానిదేనని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో ఉన్న ఆరుగురు రాబందులేనని ఆక్షేపించారు. కలెక్టర్లను మాజీ సీఎం కేసీఆర్ బానిసలుగా చేశారని ధ్వజమెత్తారు. ఐఏఎస్‌లతో కాళ్లు మొక్కించుకోవడం, దాడి చేయడం బీఆర్ఎస్ నాయకుల పని అని మందుల సామెలు ఆరోపించారు.

**ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం**

"కాళ్లు మొక్కిన వారిని కేసీఆర్ ఎమ్మెల్సీలను చేశారు. నీ జేజమ్మ వచ్చినా మమ్మల్ని ఏం చేయలేరు. ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం ఉంది. మమ్మల్ని గోరంత కూడా ఏం చేయలేరు. రేవంత్ ఎక్కడ దోచుకున్నాడో చెప్పండి. తెలంగాణ పేరు మీద బీఆర్ఎస్ నాయకులు లీడర్లు అయ్యారు. రేవంత్ రెడ్డిని ఎవరు దించుతారో రండి. హరీశ్‌రావు మేడిగడ్డ దగ్గర చాప వేసుకొని పడుకున్నాడు. బీఆర్ఎస్ తెర చినిగిపోయింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ దగ్గర పడుకుంటే మంచిది. బీజేపీ నాయకులు మూసీ దగ్గర పడుకుంటా అంటే మేమేమైనా వద్దని అన్నామా.. అడ్డుకుంటున్నామా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు మనిషికో గ్లాస్ తీసుకెళ్లి మూసీ నీళ్లను తాగాలి" అని మందుల సామెలు ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు సోదరుడి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**తీవ్ర అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన రామ్మూర్తినాయుడు**

**గుండెపోటుకు గురైన వైనం**

**తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న ఏఐజీ ఆసుపత్రి వర్గాలు**

**రామ్మూర్తినాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రేవంత్ రెడ్డి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ఈ మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటుకు గురయ్యారు. రామ్మూర్తినాయుడ్ని బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, ఆయన తుదిశ్వాస విడిచారని ఏఐజీ వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. రామ్మూర్తినాయుడి మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి మృతి దిగ్భ్రాంతికరం అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.